శుక్రవారం	5-9-86	ఉ 10-00 గం॥ నుండి మ॥ 1-30 గం॥
శనివారం	6-9-86	ఉ 10-00గం॥ నుండి సా॥5-00 గం॥
ఆదివారం	7-9-86	సెలవు రోజు
సోమవారం	8-9-86	సెలవురోజు-సంవత్సరి
మంగళవారం	9-9-86	ఉ 10-30 గం॥నుండి మ. 1-30గంమరియు మ॥ 2-30 గం॥ నుండి సా॥ 6-30గం॥

బాపాలాల్ అండ్ కో జ్యువెలర్స్ 29. రట్లన్‌బజార్. మద్రాస్-600003
ఫోన్ : 564397, 564398. తంతి : BAPALAL & Co.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ వారి కార్యాలయం,
గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్
హెచ్. నెం. 6-3.906/ఎ/2 సోమాజిగూడ,
హైద్రాబాద్-500482. (ఆం. ప్ర.)

టెండరు నోటీసు

నెం. 10395/D(2)/86 తేది. 31-7-86

జియో ఫిజికల్ ఎక్విప్‌మెంట్ (3½ డిబిల్ ఎల్‌సిడి డి.సి. కరెంట్ మోటర్స్ అనుబంధ సామగ్రితో)

పాకిస్తాన్‌కు విపరీతంగా భారత్ కరెన్సీ స్మగ్లింగ్

అమృత్‌సర్, ఆగస్టు 23

గత రెండేళ్ళలో పాకిస్తాన్‌కు భారత కరెన్సీ దొంగతనంగా రవాణాకావడం ఎక్కువైంది. భారతలోని గూఢచార సంస్థలకు ముఖ్యంగా సరిహద్దును కాపలాకాసే సరిహద్దు భద్రతాదళం వారికి ఈ విషయం ఎంతో ఆందోళన కలిగిస్తున్నది.

పంజాబ్‌లోను జమ్మూ - కాశ్మీరులోని ఇతర కీలక ప్రాంతాలలోను విచ్ఛిద్ర కార్యకలాపాలు సాగించడానికి పాకిస్తాన్ క్షేత్ర గూఢచార విభాగాలు (ఎఫ్.బి.యు) భారత కరెన్సీని వెదుపుపెడుతున్నాయా? లేక భారతదేశంలోకి దొంగచాటుకులను తీసుకురావడానికి భారత స్మగ్లర్లు పాకిస్తాన్‌లోని దళారీలకు అడాన్సుగా డబ్బు ముట్ట చెబుతున్నారా? అని కూడా వీరు ఆందోళన చెందుతున్నారు.

భారత పాకిస్తాన్ సరిహద్దు వెంబడి పంజాబ్‌లో కాపలా ఉన్న బి.ఎస్.ఎఫ్. జవాన్లు 1984 లో రు. 13.65 లక్షల మేరకు భారత ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 1985 లో రు. 39.6 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇది ఒక రికార్డు.

అయితే ఈ ఏడాది ఆగస్టు 14 వరకు సరిహద్దు భద్రతాదళం వారు సరిహద్దును దాటుతున్న దుండగుల నుండి రు. 6.20 లక్షల స్వాధీనం చేసుకున్నారు.

వర్తమాన సంవత్సరంలో సరిహద్దులవద్ద భారత కరెన్సీ కొంత తక్కువగా దొరికిందంటే పంజాబ్ రంగంలో సరిహద్దు వెంబడి బి.ఎస్.ఎఫ్ జవాన్లు గట్టి నిఘా ఉంచడం, రాష్ట్రంలో టెర్రరిస్టులు స్మగ్లర్లకు వ్యతిరేకంగా పంజాబ్ పోలీసులు, ఇతర భద్రతా దళాలు సమిష్టిగా చర్యలు తీసుకోవడం ఇందుకు కారణాలని చెప్పబడుతున్నది.

సరిహద్దు వేరాలు చేసేవారిని, ముఖ్యమునాభారత-పాకిస్తాన్ సరిహద్దు వద్దపని చేస్తున్న స్మగ్లర్లమధ్యాలను పాకిస్తాన్‌సరిహద్దు రెంజర్లు బెదిరిస్తూంటం కోవడం లేదని, వారిపై చర్యతీసుకునే విషయంపై వారు ఉదాసీనంగా ఉంటున్నారని భారత గూఢచార వర్గాలు తెల్పాయి.

కాన్పూర్ క్రికెట్ పాకిస్తాన్ రేంజర్లకు చెందిన సీనియర్ అధికారులుకూడా భారత క్రికెటర్లతో తమ దేశంలోకి భారత కరెన్సీ కొంగతనంగా రవాణా కావడం ఎక్కువయినట్లు భారత క్రికెటర్లతో జరిపిన ఇష్టాగోష్టి సమావేశంలో చెప్పారు. అయితే తాము భారతకరెన్సీని పూర్తిగా స్వాధీనం చేసుకున్నది వారు అడిగినంగా చెప్పలేకపోయారు.

గత కొద్ది మాసాలలో పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన పంజాబు టెర్రరిస్టులు సరిహద్దుదాటి వస్తూ పట్టుబడ్డారు. వారిని ప్రశ్నించగా వారు తిరిగి భారత్‌కు రావడానికి పాకిస్తాన్ క్షేత్ర గూఢచార విభాగాలు వారికి డబ్బేమీ ఇవ్వడం లేదని స్పష్టమైనట్లు గూఢచార శాఖకు చెందిన అధికారులు తెల్పారు.

అనేక సందర్భాలలో భారత్‌లోకి రావడానికి సరిహద్దు దాటుతూ ఉండగా పట్టుబడ్డ దుండగుల వద్ద కేవలం కొన్ని వందల రూపాయలు మాత్రమే దొరికాయి. దీనినిబట్టి పాకిస్తాన్ క్షేత్ర గూఢచార విభాగాలు రాష్ట్రంలో టెర్రరిస్టు కార్యకలాపాలకు మరికొందరి ద్వారా డబ్బు అందిస్తున్నట్లు స్పష్టమౌతున్నదని భారత గూఢచారి వర్గాలు చెబుతున్నాయి.

శిక్షణ పొందిన టెర్రరిస్టులు తిరిగి పంజాబు చేరుకోవడానికి పాకిస్తాన్ అధికారులు వారికి కావలసినంత డబ్బు ఇవ్వడం లేదు మరి పాకిస్తాన్ అధికారులు స్వాధీనం చేసుకున్న భారత దేశపు డబ్బంతా ఎక్కడ ఖర్చు పెడుతున్నారు? ఎక్కడ ఏమిటి జమ్మూ - కాశ్మీరులోనే అని బి. ఎస్. ఎఫ్. సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

ఇదిలా ఉండగా బి.ఎస్.ఎఫ్. జవాన్లు సరిహద్దులవద్దగట్టినిఘాఉంచారు, వర్తమాన సంవత్సరంలోని మొదటి ఏడున్నరమాసాలలో వారు రికార్డుస్థాయిలో రు. 14 కోట్లు విలువచేసే బంగారం నల్లమందు గంజాయి హెరాయిన్, వెండి, బట్టలు, ఏలకులు, భారత కరెన్సీవంటి దొంగసరుకును స్వాధీనం చేసుకున్నారు.

1985 లో రు. 4కోట్లు 1984లో రు 4 49

'ఛలో అనంతపురం'లో 2000 మంది విద్యార్థులు

అనంతపురం, ఆగస్టు 23:

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నవసంఘర్షణ సమితి తలపెట్టిన "ఛలో అనంతపురం" కార్యక్రమంలో 2000 విద్యార్థులు పాల్గొన్నారు.

వీరు పట్టణ వీధులలో పూరేగింపు జరిపి 'మెరిట్' బొమ్మను దహనం చేశారు. వైశ్య హాస్టలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో శ్రీ వై. భాస్కరరెడ్డి, డా. శంకరరెడ్డి, శ్రీ వి. శ్రీనివాసాచార్యులు, శ్రీ డి. జయశంకరరెడ్డి ప్రసంగించారు. శ్రీ బహుద్దీన్ ముఖ్యమంత్రి వేషంలో ఆయన ప్రసంగాన్ని అనుకరించారు.

జిల్లా కలెక్టరుకు సమితి వినతి పత్రాన్ని స్థానిక ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థినులు బి. లలిత, బి. యమున అందించారు.

ఖరీఫ్ ఋణాలు

అనంతపురంజిల్లా సహకార కేంద్ర బాంకు మడకశిరశాఖ రొళ్ళ వ్యవసాయ పరపతి సహకార సంఘం ద్వారా రు 1.30 లక్షలు, అమరాపురం సంఘం ద్వారా రు 1.13 లక్షలు. ఆర్. అనంతపురం సంఘం ద్వారా రు 1.15 లక్షలు, మందులపల్లి సంఘం ద్వారా రు 43 వేలు, హేమావతి సంఘం ద్వారా రు 71 వేలు ఖరీఫ్ సాగుదండి ఋణాలు యిచ్చింది.

రాష్ట్ర సహకార బాంకు జిల్లాలో నిర్మించదలచిన 50 గోదాములలో 20 పూర్తయాయని, మిగిలినవి త్వరలో పూర్తి కాగలవని బాంకు డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ పి. అదినారాయణ తెలిపారు. ఋణాల వసూళ్ళలో తమ బాంకు ముందంజ వేస్తోందని, గత సంవత్సరం రు 10 లక్షల లాభం వచ్చిందని ఆయన అన్నారు. (వి)

ఆదోని ఎగ్జిబిషన్‌లో డి.ఎ.వి.పి. స్టాలుకు ప్రథమ బహుమతి

ఆదోని, ఆగస్టు 23:

ఆదోనిలో జరిగిన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో డి. ఎ. వి. పి. న్యూఢిల్లీ నెలకొల్పిన స్టాలుకు ప్రథమ బహుమతి లభించింది. డి.ఎ.వి.పి. నెలకొల్పిన "స్వాతంత్ర్య పోరాటం" ప్రదర్శన స్టాలు చేలాది మందిని ఆకర్షించి ప్రశంసలు పొందింది.

సిద్ధిపేటలో రాస్తారోకో

సిద్ధిపేట, ఆగస్టు 23:

నవసంఘర్షణ సమితి పిలుపు మేరకు సిద్ధిపేటలో విద్యార్థినీ విద్యార్థులు రాస్తారోకో నిర్వహించి 30 ఆర్టీసీ బస్సులు పైర్లలో గాలి తీసివేశారు. సిద్ధిపేట డిపో బాడు ఉదయం 7 గంటలకు బస్సులు నిలిపివేశారు. బస్సులు, ఇతర వాహనాలు నడవక ప్రజలు యిబ్బందులకు గురయ్యారు.

వెంకటేశ్ కళామందిర్ ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులపై తె.దే. పార్టీ కార్యకర్తలు దాడి చేశారని నవసంఘర్షణ సమితి ఆరోపించింది.

టౌన్‌లో పెద్దకుంటగా వెంకటేష్ కళామందిర్ వద్ద ఎస్. ఎస్. ఎస్. కార్యకర్తలు, పోలీసులు తమను కొట్టారని సమసంగ్రామ పరిషత్ సిద్ధిపేట కన్వీనరు శ్రీ సి. హెచ్. లక్ష్మణ్ ఆరోపించారు.

నవసంఘర్షణ సమితి కార్యకర్తలు ఉరేగింపు తీసి ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనలో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీ కె. చంద్రశేఖరరావు రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమానికి సంఘీభావం ఇస్తున్నారని సమసంగ్రామ పరిషత్ కన్వీనరు శ్రీ లక్ష్మణ్ ఆరోపించారు. పోలీసులు కూడా ఉద్యమానికి సహకరిస్తున్నారని, ప్రభుత్వం వారిపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు. (కం)

పొన్నాలలో కలరా

సిద్ధిపేట, ఆగస్టు 23

సిద్ధిపేట మండలంలోని పొన్నాల గ్రామంలో కనీసం 25మంది కలరా వ్యాధితో బాధపడుతున్నారని పొన్నాల సర్పంచ్ శ్రీ దాకయ్య తెలిపారు.

నంగునూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర అధికారులకు యీ విషయం తెలిసినా వారు ఎలాటివన్నయీ తీసుకోలేదనిఆయన ఆరోపించారు.

చివరకు సిద్ధిపేట మండల రెవెన్యూ కేంద్రంలో విర్యాదుచేయగా మండలాధికారి గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రభుత్వఆసుపత్రి డాక్టర్ శ్రీ హనుమాన్ దాస్‌కు మందులు సరఫరా చేయమని కోరారని ఆ తర్వాత డాక్టర్ మందులు సరఫరా చేశారని శ్రీ దాకయ్య చెప్పారు.

వ్యాధినిరోధకచర్యలు తీసుకోకపోతే ఇతర గ్రామాలకు కూడా వ్యాధి సోకే ప్రమాదం వుందని ఆయన అన్నారు. (కం)

రూపాయలిస్తేనే మొక్కలుయిస్తాం

సిద్ధిపేట, ఆగస్టు 23:

రాష్ట్రప్రభుత్వం ఉచితంగా రైతులకు మొక్కలు సరఫరా చేస్తామని ప్రకటిస్తూంటే నంగనూరు మండల అధికారి శ్రీ ఎ. శంకర రెడ్డి రూపాయలు యిస్తేనే మొక్కలు యిస్తాం అంటున్నారని నంగనూరు రైతు శ్రీ చింతంరామిరెడ్డి ఆరోపించారు.

శ్రీ రామిరెడ్డి కలెక్టరుకు అర్జీపెట్టుకు పంపిన విజ్ఞప్తి పత్రంలో తాను 3000 నీలగిరి మొక్కలకు దరఖాస్తు చేశానని వాటిని గురించి అడుగగోగా శ్రీ శంకర రెడ్డి బయటకు గెంటాడని, డబ్బుయిస్తేనే మొక్కలు యిస్తామని బార్యాలయ ఉద్యోగి శ్రీ హరిలాల్ అన్నారని ఆరోపించాడు. వీరిపై తగినచర్య తీసుకోవాలని ఆయన కోరాడు.

వ్యాన్ ఢీకొని బాలిక మృతి

సిద్ధిపేట ఆగస్టు 23:

సిద్ధిపేటలోని బాలాజీ టాకీసు సమీపంలో ఒక వ్యాను ఢీకొనగా తులసమ్మ అనే రెండేళ్ళబాలిక మరణించింది ఎలగేడు గ్రామం నుండి సిద్ధిపేటకు ఆమె కుటుంబసభ్యులతోపాటు కాలినడకన వస్తూండగా యీ దుర్ఘటన జరిగింది. డ్రైవరు దాడపల్లి మల్లేశాన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. (కం)

మాజీ సైనికోద్యోగులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం : నాయిని

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23:

ప్రభుత్వ సహకారం అవసరమైన దళితుల వర్గాలు, మాజీ సైనికోద్యోగుల పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరి కనబడుతోందని జనతాపార్టీ శాసనసభ్యుడు శ్రీ నాయిని నర్సింహారెడ్డి ఆరోపించారు.

నగరంలోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సంస్థలలోని మాజీ సైనికోద్యోగులకు ఇళ్ళస్థలాలు అమ్మే విషయంలో ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను అయన విలేఖరులకు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని మీర్‌పేటలో 7 ఎకరాల 6 గుంటల స్థలాన్ని మార్కెట్‌ధరకు అమ్మామని బి.డి.ఎల్, మాజీ సైనికోద్యోగులు 1982లో ప్రభుత్వానికి దరఖాస్తుచేసుకున్నారనీ హయత్ నగర్ తహశీల్దార్ ఈ మేరకు కలెక్టర్‌కు నివేదిక చేశారనీ ఈ స్థలాన్ని కేటాయించే విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ కార్యదర్శికి నివేదిక చేశారని అయన తెలిపారు.

బి. డి. ఎల్‌కు 2 కి. మీ దూరంలో వున్న ఈ స్థలం మాజీ సైనికోద్యోగులకు అనుకూలంగా వుండగలదని ఎం.డి. సైనిక బోర్డు వ్యవహారాలు చూస్తున్న కార్మిక మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డికి చెప్పారని శ్రీ నాయని తెలిపారు.

ఈ స్థలం అమ్మకం విషయాన్ని పదేపదే ప్రభుత్వ దృష్టికి తీసికెళ్లినా ఫలితం లేకుండా పోయిందనీ, షెడ్యూల్డు కులవారే హెచ్చుగా వున్న ఈ మాజీ సైనికోద్యోగులకు మార్కెట్ ధరకు ఈ స్థలాన్ని అమ్మటానికి ముఖ్య మంత్రి జోక్యం చేసుకోవలసిన అవసరం ముందని శ్రీ నాయని సూచించారు.

సమసంగ్రామ పరిషత్‌లో విలీనం

హైదరాబాదు, ఆగస్టు 23

రాష్ట్ర షెడ్యూలుకులాలు తెగలవిద్యార్థుల సంక్షేమ సంఘాన్ని శ్రీ ఆర్. కృష్ణయ్య నాయకత్వంలోని సమసంగ్రామ పరిషత్‌లో విలీనం చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ కె.నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రిజర్వేషన్ అనుకూలఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని కూడా ఆయన ప్రకటించారు.

'స్పీడ్‌పోస్ట్' బుకింగ్ వేళలలో మార్పులు

హైదరాబాద్, ఆగస్టు 23:

న్యూఢిల్లీ వైపుగా వెళ్ళే విమానాల వేళలు మార్చినందున 'స్పీడ్ పోస్ట్' సామాన్లు బి. పి. ఓ. వద్ద సాయంత్రం 6 వరకు తీసుకుంటాయి. నికింద్రాబాదు హెడ్ పోస్టాఫీసు వద్ద విమానాశ్రయం వద్ద 6_30 ని. వరకు తీసుకుంటారని పోస్ట్‌మాస్టర్ జనరల్ ప్రకటించారు.

హైదరాబాదు, ఆగస్టు 23

అంబర్‌పేట మహిళామండలి ఆధ్వర్యాన ముప్పిటల్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. శ్రీ గోవిందగిరి పతాకం ఆవిష్కరించారు, శ్రీమతి వెల్లంకి విమలాదేవి పర్యవేక్షణలో పోటీపందెములు జరిగాయి, పిల్లలు నాటకం ప్రదర్శించారు. శ్రీ గిరి బహుమతులు పంచారు.





బంపర్ ఆఫర్ – 86 సెప్టెంబరు 30 వరకు

టూ-ఇన్-వన్ రూ 230 లకే ట్రాన్సిస్టర్‌తో పాటు సోనీ టూ-ఇన్-వన్ రేనెట్ రికార్డర్ సెట్టు ఇవ్వబడు ఫ్యాక్టరీ అమ్మకం ధర రూ 250/లకే లభించును- పోస్టేజి&ప్యాకింగ్ చార్జీలతోచేరి. పునిలంగా డెలివరీ చేయబడును. మీ ఇంటికి వి. పి. పి. ద్వారా పొంద వచ్చును. మీ ఆర్డర్ తక్షణోజే పంపండి & చిరునామా ఇంగ్లీషు లేదా హిందిలో మాత్రమే వ్రాయండి.

GOOD LUCK COMPANY (AH-2)
136, New LAYALAPUR, DELHI-110051



DEPARTMENT OF ATOMIC ENERGY
DIRECTORATE OF PURCHASE AND STORES

On behalf of the President of India, the Director, Directorate of Purchase and Stores, Department of Atomic Energy, Bombay, invites tenders as detailed below. The price of the tender documents is indicated in brackets against each item.

1. DPS : IGCAR : IEE : 2126 due on 16-9-86 (Rs. 50)
Design, manufacture and supply of a Frog man suit system for entry into a Radioactive environment as per purchaser's tender specifications-Qty. One System.

2. DPS : BARC : EEQ : 6622 due on 16-9-86 (Rs. 35)
96 KV Single Pole lightening arresters suitable for operation on 110 KV. solidly grounded neutral system, as per tender specification, for Trombay. Bombay-85-Qty. 6 Nos.

3. DPS : KAPP : NPB : PPF . 157 due on 19.9.86 (Rs. 35)
Supply of forged carbon steel gate, globe and check valves in different sizes as per purchaser's tender specification-Qty. 1078 Nos.

4. DPS : TAPS . FAB : 81 due on 22.9.86 (Rs. 75)
Supply and Guarantee of Circulating Water Pump diffuser as per purchaser's tender document-Qty. 2 Nos.

5. DPS : KAPP . NPB : PPF : 160 due on 22 9.86 (Rs. 50)
Supply of carbon steel weldolets and sockolets in different sizes as per purchaser's tender specifications-Qty. 523 Nos.

6. DPS . KAPP . NPB : PPF : 163 due on 23.9 86 (Rs. 35)
Supply of forged carbon steel flanges in different sizes as per purchaser's tender specifications-Qty. 517 Nos.

7. DPS : KAPP : NPB : FAB : 84 due on 23.9.86 (Rs. 75)
Design, manufacture, assembly, inspection, testing, packing guarantee and delivery of (i) Air handling units (Qty. 22 Nos.) and (ii) Chilled water coils (Qty. 2 Nos.) with all accessories & auxiliaries as per purchaser's tender document.

8. DPS : KAPP . NPB : FAB : 85 due on 24.9.86 (Rs. 75)
Design, preparation of fabrication drawings, manufacture, shop testing, guarantee and delivery of Air Handling Units and Fan coil Units as per purchaser's tender document-Qty. As per tender document

9. DPS : KAIGA : NPB : FAB : 6 due on 26.9.86 (Rs. 100)
Manufacture, inspection, testing, packing, forging, guarantee, heat treatment and delivery of End fitting forgings as per purchaser's tender document-Qty. 2800 Nos.

10. DPS : KAPP : NPB : FAB : 86 due on 26.9.86 (Rs. 75)
Design, preparation of drawing manufacture, inspection, testing with proper documentations, tropical packaging, guarantee and delivery of Spring hanger assembly for Primary coolant pumpmotor unit as per purchaser's tender document-Qty. 108 Nos.

11. DPS : RAPP (EB) : FAB : 4 due on 29.9.86 (Rs. 35)
Manufacture, inspection, packing, guarantee and supply of Fuelling Machine Head Ram Assembly SS 410 components as per purchaser's tender document-Qty. As per tender document.

12. DPS : BARC : FAB : 376 due on.30.9.86 (Rs. 35)
Fabrication, guarantee and supply of Horizontal transport container, as per purchaser's tender document-Qty 1 No.

13. DPS : NPB (500 MWe) : EEQ : 4 due on 6.11.86 (Rs. 75)
Design, manufacture and supply of serve controlled oil hydraulic units, as per tender specification for Trombay Village, Bombay-88.-Qty. 12 Nos

Tender documents at the rates mentioned above and general conditions of contracts priced Re. 0.50p. each (Except item Nos. 4, 7, 8, 9, 10, 11 & 12) can be had from the Finance and Accounts Officer, Department of Atomic Energy, Directorate of Purchase and Stores, 3rd Floor, Mohatta Building, Palton Road, Bombay-400 001, between 10 a.m. & 1 p.m. on all working days except on Saturdays. Import Licence will be provided only if the items are not available indigenously (Except item Nos. 4, 7, 8, 9, 10, 11 & 12). Tenders will be received upto 3 p.m. on the due dates shown above and will be opened at 4 p.m. on the same day. The right is reserved to accept or reject lowest or any tenders in part or full without assigning any reason

davp 645(165)/86

తాడేపల్లిగూడెం పాఠశాలలో వరద బాధితుల చంటిపిల్ల

శింగనమలలో ప్యాన్‌ల పరిశ్రమ

శింగనమల, ఆగస్టు 23:

అనంతపురం జిల్లాలోని మండల కేంద్రమయిన శింగనమలకు సుమారు 3 కి. మీ. దూరంలో "శింగనమల యిండస్ట్రీస్ ప్రారంభింపబడుతున్న ఫ్యాన్ల ఫ్యాక్టరీకి అనంతపురం జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటి డైరెక్టర్ శ్రీ వై. నారాయణస్వామి ఇటీవల శంఖుస్థాపన గావించారు.

ఈ సందర్భంగా 'శింగనమల యిండస్ట్రీస్' యజమానురాలు శ్రీమతి పార్వతీ దివాకర్, మాట్లాడుతూ, గ్రామ ప్రాంతాలలో పరిశ్రమల స్థాపన వల్ల నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించటంతో బాటు, గ్రామాల అభివృద్ధి చెందగలవన్న విశ్వాసంతో, తామీ నిర్ణయం తైకొని, యిక్కడ పరిశ్రమను స్థాపిస్తున్నామని యీ పరిశ్రమ క్రింది ఫ్యాన్ల తయారీతో బాటు, మున్ముందు మోటారు రివైండింగ్, పోర్టబుల్ టెలివిజన్లు కూడా తయారుచేసి, సామాన్యునికి అందుబాటు ధరలోనే విక్రయించటం జరుగుతుందన్నారు.

పరిశ్రమల కేంద్ర డి. డి. ప్రసంగిస్తూ, పారిశ్రామికంగా ఎంతో వెనుకబడిన అనంతపురం జిల్లాలో పరిశ్రమల స్థాపన అవసరమని, యిందుకై ప్రభుత్వం యీ జిల్లాకు ఎన్నో రాయితీలను కల్పిస్తున్నట్లు తెలిపారు. రాయితీల క్రింద 15 శాతం సబ్సిడీ, 25 శాతం కరెంటు రాయితీ కల్పించటం జరుగుతుందని చెబుతూ ప్రస్తుతం జిల్లాలోని హిందూపురంలో సుమారు రు. 40 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలను స్థాపించుటకు బెంగళూరు, చెన్నై ప్రాంతాల నుండి సుమారు 118 మంది దాకా పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని అన్నారు జిల్లాలోని పామిడి, గుత్తి ప్రాంతాల నుండి కూడా మరికొందరు ముందుకు వస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ విద్యుత్ బిల్లుల మొత్తం రు. 225. పాంత్రాలలో సైతం యిలాగే పారిశ్రామికులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను పొంది, జిల్లా పరిశ్రమల రంగంలో మరింత ముందంజ వేయటానికి కృషి జేయాలన్నారు.

శింగనమల యిండస్ట్రీస్ స్థాపనపట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యీ పరిశ్రమవలనగల సౌకర్యాలను తప్పక కల్పించగలమని వీటిలో శిక్షణ నిమిత్తం కార్మికులను తామే శిక్షణ నిచ్చి శిక్షణా కాలంలో స్టయిపండు కూడా యివ్వటం జరుగుతుందని చెబుతూ, "యీ పరిశ్రమకు కావల్సిన స్థలాన్ని ఉచితంగా యిచ్చిన స్థలదాత శ్రీలగిశెట్టి శ్రీనివాసులు అభినందించారు.

శ్రీయుతులు యన్. సి. అశ్వర్థ, శ్యామ సుందర్, వి. శ్రీనివాసులు పూర్ణ సత్యనారాయణ మరియు మాజీ సర్పంచ్ శ్రీ యన్. అశ్వర్థ తదితరులు ప్రసంగించారు. (కం)

డబ్బుకట్టినా కరెంటు తీసేశారు

కదిరి, ఆగస్టు 23:

నల్లచెర్వు మండలంలోని పెద ఎల్లంపల్లికు చెందిన శ్రీ డి. గంగాధరం జాను విద్యుత్తు బిల్లులు చెల్లించినా అధికారులు విద్యుత్సరఫరా తొలగించారని ఆరోపించారు.

విద్యుత్తు సిబ్బంది తనవద్ద ప్రతినెలా స్లాబ్ ప్రకారం బిల్లు వసూలు చేసినదులు యివ్వలేదని ఆయన అరోపించారు. చివరకు తిరిగి బిల్లులు చెల్లిస్తానన్నా అధికారులు కనెక్షను తొలగించి సర్వీసు వైరు తీసుకుపోయారని ఆయన అన్నారు.

ఈ నెల 12వ తేదీన అధికారులు నూవర్ వైజింగ్ ఛార్జీలు రు 50, రీకనెక్షన్ ఛార్జీలు రు 20 కట్టమని ఉత్తర్వులు పంపారని ఆయన అన్నారు. గతంలో వసూలు చేసుకున్న మొత్తం సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంతేకాక యీ నెల 4వ తేదీన తమ యింటికి వచ్చిన అధికారులు దుడుకుగా ప్రవర్తించారని ఆయన తనకల్లు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. (కం)

హిందూపురంలో ఆధునిక సిల్కుమిలు

హిందూపురం, ఆగస్టు 23

ఎగుమతి కొరకు సిల్కును తయారు చేసే ఒక ఆధునిక సిల్కు మిల్లును హిందూపురంలో రివిమెన్ సిల్కు లిమిటెడ్ స్థాపించనున్నది. దీని పెట్టుబడికి గాను రు. 10 విలువగల 70 లక్షల షేర్లు కంపెనీ విడుదల చేస్తుందని సంస్థ డైరెక్టరు శ్రీ కె. తెప్పెస్వామి ప్రకటించారు. షేర్లు అమ్మకం ప్రవాస భారతీయులకు ఆగస్టు 28న, భారత ప్రజలకు సెప్టెంబరు 1వ తేదీన మొదలవుతుంది. (కం)

విగ్రహావిష్కరణ

జనగామ, ఆగస్టు 23:

స్వాతంత్ర్య సమరయోధుడు, జనగామ పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కీ॥శే॥ కె. వేంకటేశ్వర్లు సంస్మరణార్థం స్థానిక అర్టీసీ క్రాస్ రోడ్స్‌వద్ద పార్టీ నెలకొల్పిన ఆయన శిలావిగ్రహాన్ని ఎం.ఎల్.ఎ. శ్రీ నర్సింహారెడ్డి ఆవిష్కరించారని పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. రామచందర్ తెలిపారు.

Andhra Pradesh State Electricity Board

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు సిబ్బందికి

ఒక విన్నపము

ఇటీవలి భారీ వర్షాలు, వరదలు మూలంగా రాష్ట్రం ఎదుర్కొంటున్న [illegible] సమయములో వరద భీభత్సానికి గురైన ప్రాంతాల వారికి మనం చేయగలి[illegible] అదుకోవడం ప్రతి ఒక్కరి నైతిక కర్తవ్యం. వరదలు తగ్గిన వెంటనే [illegible] ప్రారంభింప చేయడం మన ప్రథమ కర్తవ్యం. ఈ విషయంలో మ[illegible] లోపముండకూడదు.

గతంలో ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, [illegible] మనం సమర్థవంతంగా ఎదుర్కొన్నాము. వరద బాధిత ప్రాంతాలు తెలియదు. బోర్డుకుగల అనేక ఇన్‌స్టాలేషన్స్ ఏ మేరకు దెబ్బతిని వున్నా[illegible] ఎంతో వున్నట్లు కాని మనకు లభించిన సమాచారాన్ని బట్టి చూడగా మనం చే[illegible] వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చి ప్రజలకు తమ విధు[illegible] అగుపడుతున్నది. ఈ సందర్భంగా బోర్డు సిబ్బందిలోని [illegible] సేవలు అందించాలని కోరుతున్నాను.

వరద బాధితులకు పునరావాసం కల్పించడానికి [illegible] చేస్తున్న కృషిలో [illegible] పరిస్థితులు ఏర్పడి[illegible] మన వంతైన సహాయం మనం అందజేయాలి. గతంలో [illegible] భారతీయులు, సాధ్యమైతే [illegible] నప్పుడు బోర్డు సిబ్బంది తమ ఒకరోజు వేతనాన్ని [illegible] చెక్కిన [illegible] దానికంటే ఎక్కువ ఇవ్వడానికే మనం ప్రయత్[illegible] ఉంటాడు. సంపునకు గురైన [illegible] ప్రాంతాలలోని వారిని ఆదుకోవడానికి గాను మన [illegible] తన సిబ్[illegible] పూర్తి సహాయ[illegible] సహకారాలు వుంటాయని ఆశిస్తు, గతంలోవలె [illegible] నుండి ఒకరో[illegible] వేతనాన్ని రాబట్టుకొని ఆ విధంగా రాబట్టుకో[illegible] మొత్తాన్ని [illegible] ముఖ్యమంత్రి వరద సహాయనిధికి అందజేస్తుంది. ఎక్కువ [illegible] రాశం ఇవ్వ[illegible] బట్టుకోవలసిన [illegible] సదరు మొత్తాన్ని తెలిజేసే ఆ విధంగా [illegible] ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి అందజేయడం జరుగుతుంది.

పం. ఎస్. తాతారావు, చైర్మన్,
ఎ.పి.ఎస్.ఇ.బి.

PRO/GS/(V) (1)/413/86

ఆంధ్రపత్రిక

భాద్రపదం

శిపలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. శ్రావణ మాస బ. పంచమి : ఆదివారం

1986వ సం. ఆగస్టు 24: ఆదివారం బ. పంచమి: రా. 9-24. రేవతి : ఉ. 6-57. వర్జ్యం : తె. 4-26 మొదలు.

1986వ సం. ఆగస్టు 25: సోమవారం బ. షష్ఠి : రా. 10-55. అశ్విని: బ. 8-44. శేషవర్జ్యం: 6-09 వరకు. వర్జ్యం: సా. 7-17 మొదలు 9-03 వరకు

శ్రీ క్షయనామ సం. శ్రావణ మాస బ పంచమి 24-8-1986 ఆదివారం

ప్రతిభకు రిజర్వేషన్లతో పనేమిటి?

పూర్వం చదువు కోవాలంటే ధనం, ప్రతిభ ప్రధానాంశాలు. మొన్న మొన్నటి వరకూ ప్రతిభదే ప్రధానాంశం, ధనంకి ద్వితీయస్థానం. ప్రతిభకు పదంఎన్నడూ అడ్డురాలేదు. కొందరికతని ప్రతిభావంతులైన విద్యార్థులందరూ అగ్రకులానికి చెందిన వారైతే- అది కేవలం సంస్కారాల ప్రాబల్యం గలదిగా పరిగణింప బడింది. అంత మాత్రంచేత బడుగు వర్గాలకు చెందిన ప్రతిభావంతులు ఉన్నత స్థాయికి పోగల మార్గం స్పష్టంగానే గోచరమైయుండేది. తర్వాత కమ్యూనల్ జి. ఓ. జారీ అయింది. దీనివల్ల తర్వాత వచ్చిన తరంలో చిత్రమైన మనస్తత్వం చోటు చేసికొంది. తరుణమైన విద్యార్థి దశలో కష్టపడి చదువుకోవాల్సిన తపన పోయింది. పాఠం మార్కులొస్తే చాలు, పై తరగతిలో చేరడానికి రిజర్వేషను ఉండనేఉంది- అనే ధ్యాస లావయింది. ఈ యువతరానికి నేడు ప్రభుత్వం నిర్ణయించిన 44 శాతం రిజర్వేషన్లు ఎంతో మెచ్చదగిన విషయం. అయితే "ఆర్థికంగా వెనుకబడినవారు" అనే షరతు మాత్రం నిష్ఠురమై కూర్చుంది.

ఉద్యోగాల విషయంలో మన జాత తండ్రులు నౌకరీ చెయ్యడమంటే "బుర్ర అమ్ముకున్నాడ"ని అనేవారు. విధి నిర్వహణలో ధాధాపుత్రులను విస్మరించి ఏకాగ్రతలో పని చేసేవారు. ప్రజా ప్రభుత్వాలు కమ్యూనల్ జి.ఓ. జారీ చేశాక కొంత మందికి ఉద్యోగం ధారమైతే, చాలా మందికి అష్టామహిషీగా సర్వీసు పూర్తిఅయింది. మరొక ఉపాధి లేనప్పుడు ఉద్యోగం చేస్తూ అనునిత్యం స్పర్ధపడుతూ జీవితాన్ని వెళ్ళబుచ్చుకొన్నవారు వెను చీకటిలో అదృశ్యమయ్యారు.

బ్రహ్మాండమయిన ప్రజాపక్షంలో ఎన్నికయైన తెలుగుదేశ ప్రభుత్వం తెగించి ఒక మంచిపని చేసింది. వెనుకబడినవర్గాల కమీషన్ సిఫార్సులను పూర్తిగా అంగీకరించింది. సమసమాజ స్థాపనకు 'ఆర్థికంగా వెనుకబడిన' వారికే ఈ 44 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి అని ప్రగతి పథం చూపింది.

ప్రతిభ మంట కలసిందని వాపోతున్నాడు. ఎంచేతనంటే 44 శాతానికి రిజర్వేషన్లు పెంచేస్తే మిగిలిన శాతం- ప్రతిభకు చాలదని, ఈ ఆందోళన వల్లనే ప్రభుత్వం 'ప్రతిభ' అనే దాన్ని సులభంగా కొండదాటిపెట్టి కొరి చేసింది. ప్రతిభకు 20శాతం- అవకాశమిచ్చాం అన్నారు. వాస్తవానికి ప్రతిభకు రిజర్వేషన్లలో పని లేదు అని గుర్తుంచుకోవాలి.

అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రాన్ని దిక్కరించిమరీ ఐ. ఎ. ఎస్ ఆఫీసర్లను అదుపులో పెట్టింది. మెరిసేదంతా బంగారంకాదనినడుజూపినది. కాని ప్రభుత్వంరిజర్వేషన్లవిధానం ప్రకటించాక ఈ జాతిలోనే, సమగ్రంగా అధ్యయనం చేసిన ప్రభుత్వ విద్యావాన్ని దుయ్యబట్టగల ప్రతిభావంతులు ముఖ్యమయిన శాఖల్లో లిష్ట పేసుకు ఉన్నారంటే, స్వార్థ శక్తులు చాలా పదిలంగా నే ఉన్నాయన్నమాట. ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచిన దన్నది కేవలం ప్రచారసామగ్రి. రిజర్వేషన్లు లగ్గంచేస్తామంటే కాంగ్రెసు పుంజుకుదటుందనుకోడం అవివేకం. అశేషమైన వోట్లు ఈ వెనుకబడిన తరగతులవారే. వచ్చే ఎన్నికలలో ప్రతిభకువోటువెయ్యాలి. ఆర్థికంగా వెనుకబడినంత మాత్రాన ప్రతిభ కళా విహీనం కాదు. ప్రతిభ నిష్కళంకమైనది. తెలుగుదేశం ప్రభుత్వ నిర్ణయం ఈ విషయంలో గర్వింపతగినది.

-కం॥ సత్యనారాయణ

తప్పు ఎవరిది?

ప్రస్తుత వరదల మూలంగా రాష్ట్రానికి తగిలిన దెబ్బ ఏ విధంగా చూచినా చాలా పెద్దదనక తప్పదు. ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు జిల్లాలు వరదతాకిడికిలోనై, లక్షలాది ప్రజలు కష్టనష్టాల పాలయ్యారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలోనే సుమారు 14 లక్షల ఎకరాలలో పంట సర్వనాశనమైనట్లు అంచనాలు తెల్పుతున్నాయి. ఈ జలప్రళయంలో ఎన్ని వేల ఇళ్లు నేలమట్ట మయ్యాయో, ఎన్ని లక్షల ఇళ్లు దెబ్బతిన్నాయో వరదలు పూర్తిగా తీస్తేతప్ప ఖచ్చితంగా తెలియదు. అలాగే కొన్నివందలకిలోమీటర్లుపొడవున రవాణారోడులు, భారీ సంఖ్యలో సేద్యపునీటి వనరులు నాశనమయ్యాయి. రైలుమార్గాలు, పంతెనలు కొట్టుకుపోవటంవల్లను రైలుబండ్ల నిల్పివేత వల్లను రైల్వేశాఖ కూడా బాగా నష్టపోయింది. ఇంత ఉపద్రవం సంభవించినప్పటికీ జననష్టం చాలా తక్కువగా జరగటం అదృష్టమనే చెప్పాలి. అధికారులు సకాలంలో హెచ్చరిక చేయటమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తుంది. వరదపరిస్థితి ఎప్పటికప్పుడు తెలుస్తూండటం వల్ల జాగ్రత్తపడడానికి కొంత అవకాశం లభించినట్లే ప్రాణంమీదకు వస్తే తప్ప ఇల్లు-వాకిలి, పశువులు వదిలివేసి జనం ఊళ్లకు ఊళ్లు ఖాళీచేసి వెడతారని అనుకోవటం వాస్తవికతకు అనుగుణంకాదు. అలా ఖాళీ చేసి ఎలా వెడతారు? అన్న ప్రశ్న ఉండనే ఉన్నది. హెచ్చరికలు అయితే చెయ్యగలిగారుగాని లక్షలాది వరద ముంచుకొచ్చేలోగా స్వల్పవ్యవధిలో సురక్షిత తరలించగలరా? అందుకు ఎంత సాధనలో పేరే చెప్పనక్కరలేదు. కనుకనే లక్షలాది లోచిక్కువడి నానా అవస్థలు పడవలసివస్తోంది. కాలకు చేర్చటం, ఆహారం అందజేయటం తక్షణ అధితులసంఖ్య ఇంత ఎక్కువగా ఉన్నప్పుడు కూడా అధికంగా రావటంలో వింతలేదు. అధికారుల సిబ్బంది సానుభూతితో వ్యవహరిస్తే ఫిర్యాదులు నివారణ అవుతాయని చెప్పవచ్చు.

పీడితుల సహాయార్థం రాష్ట్రప్రభుత్వం కోరిన సొమ్ము, వంటనూనెలు, కిరోసిన్ మొదలైన సరుకులు సమకూర్చడానికి ప్రధానమంత్రి అంగీకరించటమే కాక, కోట్ల అడ్వాన్సు ఇవ్వటానికి కూడా సమ్మతించారు. కార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వం మరో రు 20కోట్లు ఖర్చుపెట్టినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అందుచేత కార్యక్రమాలకు ధనాభావం వల్ల అంతరాయం కలగదు అని అనుకోవటం లేదు. అయితే నష్టపోయిన జనానికి, ప్రత్యేకించి రైతాంగానికి పునరావాసం కల్పించేందుకు, సేద్యపునీటి వనరులు, రహదారులు పునర్నిర్మాణం చేసేందుకు భారీ ఎత్తున నిధులు అవసరం. ఈ నిధులు సమకూర్చుకొనటం రాష్ట్రప్రభుత్వానికి సమస్యగా తయారై తీరుతుంది. అధికారుల అప్రమత్తవలన సేద్యపునీటి వనరులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి అనటం తగినంతగా నిధుల కేటాయింపులు జరగనప్పుడు తామేమి చెయ్యగలమని అధికారులు ఇందుకు సమాధానంగా అనవచ్చు. ముఖ్యమంత్రి ఆరోపణలోనూ, అధికారుల సమర్థనలోనూ కూడా నిజం ఉండవచ్చు. అయితే జరుగుతున్నదేమంటే అందించబడిన సహాయక చర్యలు? ఏమైనా సంక్షేమకార్యక్రమాల పేరుతో రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కొన్ని రకాల కర్చు, ముఖ్యమైన పథకాలకు, అవసరానికు నిధులు కొరవడేట్లు చేస్తున్నదని వ్యాఖ్యాతలు పదే పదే హెచ్చరిస్తూనే ఉన్నారు. కాగా ఇబ్బంది వచ్చినప్పుడు స్వశక్తిపై ఆధారపడి దానిని పరిష్కరించుకొనటం వల్ల ఆత్మగౌరవం పెరుగుతుంది కాని, కేంద్రసహాయానికి అర్రులు చాచటం అవమానకరమనటంలో సందేహం లేదు

గుంటూరులో లోక్ అదాలత్

మన దేశ జనాభాలో మూడింట రెండు వంతులకు పైగా ప్రజలు నిరక్షరాస్యులు కావడం, విద్యావంతులకు సహితం న్యాయ సంబంధ అంశాల పట్ల సరయిన అవగాహన లేకపోవడంతో వివిధ చట్టాలలో సమకూర్చిన రక్షణలు, హక్కులను వినియోగించుకోలేకపోతున్నారు. పైగా న్యాయం కొరకు కోర్టులకు వెళ్ళడం ఖర్చుతో కూడుకొనిన పని కూడా.

న్యాయస్థానాల వ్యవహారం కూడా తీవ్రకాల ఊష్యానికి అనువుగా ఉండటం చట్టాలలోని లొసుగులు వల్ల సంవత్సరాల తరబడి న్యాయం సమకూరకపోవడం జరుగుతున్నది. పైగా ఒక కోర్టు తీర్పును మరో కోర్టులో సవాలుకు అస్కారం ఉండటంతో వివాదం నిరంతర ఘర్షణగా మారి గ్రామాలలో కక్షలు, ముఠా తగాదాలకు అజ్యంపోస్తున్నట్లవుతున్నది.

సామాన్య ప్రజలకు న్యాయసహాయం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత న్యాయ సహాయ పథకాన్ని న్యాయ వ్యవస్థకు 1982 లో అప్పచెప్పారు. అప్పటి నుండి ప్రజలకు అందుబాటులో న్యాయ సహాయం సమకూర్చడానికై విశేష ప్రయత్నాలు జరుగుతున్నవి.

న్యాయ సహాయ పథకానికి జిల్లా స్థాయిలో జిల్లా జడ్జి అధ్యక్షులుగా ఒక కమిటీ ఉంటుంది. నెలకు రు. 600 కు మించని ఆదాయం, రు. 10 వేలకు మించని ఆస్తులు గల పేదవారికి, హరిజనులు, గిరిజనులు, మహిళలు, మాజీ సైనికోద్యోగులు, వైకలంకు ఈ సహాయం అందిస్తారు.

న్యాయవాదిని నియమించి, అతని ఖర్చులు భరించి, కోర్టు ఖర్చులు నుండి మినహాయింపు కల్గిస్తామని గుంటూరు జిల్లా జడ్జి శ్రీ ఎం. మోహనరామిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గల ఈసహాయకకమిటీలను తాలూకాస్థాయికి కూడా విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు.

లోక్ అదాలత్

ఉచిత న్యాయ సహాయంలో భాగంగా వివాదాలను ఎక్కడికక్కడ సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలని "లోక్ అదాలత్" (న్యాయ సహాయ వేదిక) లను ప్రారంభించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో విశాఖపట్టణం, హైదరాబాద్, వరంగల్, శ్రీకాకుళం, అనంతపూర్, ఖమ్మం, ఒంగోలు, ఏలూరులలో మాత్రమే గల 'లోక్ అదాలత్'ను ఆగస్టు 24 న గుంటూరులో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. దాస్కరన్ ప్రారంభిస్తున్నారు. రాష్ట్ర న్యాయ సహాయక కమిటీ చైర్మన్ శ్రీ ఎ. రఘువర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

పూర్వకాలంలో గ్రామాలలోవివాదాలను గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించేవారు. అయితే గ్రామాలలో కక్షలు పెరిగి రెండుగా చీలి ఉండటంతో గ్రామ పెద్దల నమనాలో "లోక్ అదాలత్" లను మన దేశంలో ప్రారంభించారు.

పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, అనుభవం గల న్యాయవాదులు, సేవాభావం గల విద్యావేత్తలు సాంఘిక కార్యకర్తలు, మహిళా ప్రతినిధులలో ఒక కమిటీ నియమిస్తారు. ఈ కమిటీ సభ్యవర్తుం బృందం వలె వ్యవహరిస్తుంది.

ఎటువంటి వివాదంలయినాసరే సంప్రదింపులు. రాజీ ప్రయత్నాలద్వారా పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తారు. అయితే బలవంతంచేయడంగాక స్వచ్ఛందంగా హితబోధలు, సలహాలద్వారా సామరస్య పూర్వక పరిష్కారానికి కృషి చేస్తారు.

లోక్ అదాలత్‌లోకుదిరిన పరిష్కారం అంతిమం, కోర్టుతీర్పువలె మరోకోర్టులో దావా వేయడానికి వీలుండదు. అందుచేత వివాదాలు ఇతర కోర్టులకు ప్రాకి గ్రామ కక్షలు పెరగడానికి అవకాశం ఉండదు.

ఇప్పటికిప్పుడే మన దేశంలో ఆదరణ పొందుతున్న లోక్ అదాలత్ గుజరాత్ రాష్ట్రంలో విశేషంగా ప్రాచుర్యం పొందింది. దీనికి చట్టబద్ధస్థానం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

న్యాయసూత్రం పట్ల ప్రజలలో చైతన్యం, అవగాహన కల్గించడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు గుంటూరు జిల్లా జడ్జి శ్రీ మోహనరామిరెడ్డి తెలిపారు. తెలుగులో "చట్టాలు - హక్కులు" అనే పుస్తకం ముద్రించారు. గ్రామాల్లో వెనుకబడిన ప్రాంతాలలో తమ సహాయ శిబిరాలను నిర్వహించి ఈ పుస్తకాలను పంపిణీ చేయాలని భావిస్తున్నారు. జిల్లాలో నలుగైదుగురు న్యాయ సహాయ శిబిరాలను నిర్వహించడానికి రోటరీక్లబ్ ముందుకొచ్చింది.

న్యాయ సహాయ కార్యక్రమాలలో నాగార్జున విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగం, ఎ.సి. లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కూడా క్రియాశీలక పాత్ర వహించే కృషి చేస్తున్నది. న్యాయ సహాయ కార్యకర్తలకు శిక్షణా సౌకర్యం కల్పించి, వారిచే గ్రామాలలో ప్రజలకు న్యాయ సూత్రాలగురించి వివరింప చేసే ప్రయత్నాలు జరుగుతున్నవి.

రోడ్డుప్రమాదాలలో మరణిస్తేవారికు లకు వెంటనే రు. 15వేలు, గాయ పడితే రు. 7.5 వేలు పరిహారం చెల్లింపచేసే అవకాశం ఉందని జిల్లా జడ్జి చెప్పారు. ఈ విషయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సహకారం కోరామని, ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలియగానే అన్నారు.

- చలసాని నరేంద్ర

ప్రణయ సాధనం

డైలీ సీరియల్

మాడుగుల కృష్ణమూర్తి

[గత సంచిక తరువాయి]

84 నిజంగా వాళ్ళ దాంపత్యం చాలా అన్యోన్యమయింది. అలాటికాపురంలో కలతలు పుహుః లలితని ఎలాఅయినా నష్టచెప్పి మార్చాలి. తనకు లలితకి మధ్యా ఏనాడు ఏవిషయానికికూడా అభిప్రాయబేధాలు రాలేదు. కానీ విచిత్రం సత్య పెళ్ళయ్యింది మొదలు అనుకోనిమార్పు మొదలయ్యింది. అనవసరంగా కలతలు రేపి కాపురాన్ని నరకంచేస్తోంది.

సత్య కోర్కెమీద పాపకు క్రిష్ణకాంతి అన్న పేరుపెట్టాడు మామ క్రిష్ణ.

వచ్చిన గెస్టులందరూ కానుకలు ఇస్తుంటే చూస్తూ వుండిపొయ్యాడు రాము క్రిష్ణ.

తన భర్త ఏంఇస్తాడా అన్న ఆతృత లలితకుంది.

హడావిడి తగ్గాక ప్రత్యేకంగా సత్య రూమ్‌లోకి వెళ్ళి తన ప్రజంటేషన్ అందించాడు.

చెండి పట్టాలు, చిన్న గోల్డుచెయిన్ వున్నాయందులో.

"మామా నా కూతురు ఎంత తెలివికలదో తనకు కావాల్సినవి నీ దగ్గర్నుంచి రాబట్టింది" అంది కూతురికి గొలుసువేస్తూ.

"పనీపిల్ల దానికేం తెల్సు."

"ఉన్నవాళ్ళలో నువ్వే ఎక్కువ కావంనినవాడివి అని నీ దగ్గర ఘనంగా కానుక కొట్టేసింది" అంది కూతుర్ని ముద్దాడుతూ.

"ఇప్పటినుంచి ముద్దుచేశావంటే నేచెప్పినట్లుగానే తయారవుతుంది."

"నువ్వలాగే అంటూవుండు అది మరింత బుద్ధిమంతురాలై పోతుంది."

"నువ్వుపెట్టిన పేరులో మొదటి రెండక్షరాలు నేనన్నమాటకు దుఃఖపు."

"అయితే నీపేరుకూడా అదేగా"

"మరా విషయం తెల్పకూడా ఎందుకుపెట్టావా పేరు."

"నాకాపేరంటే అమితమయిన ఇష్టం" అంది నవ్వుతూ.

కావాలని సత్యదగ్గర చేరి కబుర్లుచెపుతున్న భర్తను చూస్తుంటే మనసు శరీరంకూడా వుడికిపోతోంది లలితకు. కనీసం తను ఎదుటగావున్నాననయినా లేకుండా ఎంత స్వేచ్ఛగా ప్రవర్తిస్తున్నారో.

పరాయివాడిలా కూర్చున్న చోటినుంచి లేవకుండా ఏదో తిన్నాననిపించి వుండమన్నా వినకుండా ఒంట్లో బాగాలేదన్న సాకుతో ఇల్లుచేరింది.

"అంత అర్జంటుగా రాకపోతేనేం జయక్క ఏమనుకుంటుంది." అన్నాడు రాత్రికి ఇల్లుచేరిన రామక్రిష్ణ.

ఆ ప్రశ్నకు జవాబుచెప్పకుండా సత్య కూతురికి మీరేం ఇచ్చారు" అనడిగింది.

"నిజంగా నీకు తెలియదా?"

"చెప్పనిదే నాకు ఎలా తెలుస్తుంది. అయినా అవిడగాడు మీకు అత్యంత ఇష్టురాలుగా ఏదో ఘనంగా ఇచ్చేవుంటారు, చెబితే విని సంతోషిద్దామని."

అటువంటి బుద్ధివున్న వాళ్ళు నీలాగా ప్రవర్తించరు"

"అంటే మీ మాటలకు అర్థం?" అంది కనుబొమ్మలు చిట్లించి.

"ఉన్నమాటంటే అందరికీ చురుకే. మిమ్మల్నీ మీ చేష్టల్ని చూస్తుంటే సంతోషించేటట్లుగానే వున్నాయి. అసలు నేనంటూ ఒకదాన్ని వున్నానని మీకు గుర్తుంచే నా కళ్ళముందే దాన్తో గదిలోకూరి. పకపకలాడుతుంటే మాని ధరించే శక్తి నాకు లేదు. ధైర్యాని నిర్లక్ష్యంచేసే బుద్ధి మీకున్నా, కట్టుకున్న భర్తను వరాయి అవడానికి అర్పించే త్యాగంమాత్రం నాకు లేదు. మీరుచేసే పనులు చూస్తూ కూర్చోలేకనే వచ్చేశాను. అసలక్కడికి ఎందుకువచ్చావా అన్పించింది ఛీ, ఛీ" అంది అసహ్యంగా ముఖంపెట్టి.

[ఇంకావుంది]

లేఖలు

లేఖలు లేఖలు లేఖలు లేఖలు

సమర్థనీయం

అయ్యా, ఎ. సి. బి. లంచగొండి, అవినీతి పరులైన అధికారులను వలపన్ని ఏరి ఏరి పట్టుకుంటున్నట్లు నేడు మనం వార్తల ద్వారా, పత్రికల ద్వారా తెలుసుకుంటున్నాము.

ఈ లంచగొండి తనం వ్యాధి ప్రతి ప్రభుత్వశాఖలో పై నుండి క్రింది స్థాయి వరకు ఎన్నో ఏళ్ళుగా వ్యాపించి పాతుకు పోయింది. దీన్ని ఒక్కసారిగా నిర్మూలించడం ఎవ్వరికీ సాధ్యంకాదు. లోగడ ఈ శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడం, మరిన్ని అధికారాలు ఇవ్వకపోవడం వల్ల ఈ శాఖ పటిష్టంగా పని చేయలేక పోయింది. కాంగ్రెస్ (ఐ) హయాంలో ఈ శాఖ నామ మాత్రపు శాఖగా మిగిలి పోయింది.

అన్నగారు ముఖ్యమంత్రి అయిన తరి రోజుల్లో ఈ అవినీతి, లంచగొండితనాన్ని నిర్మూలిస్తామని ఎన్నో బాగా నాలు చేసి వున్నారు. అంసమ్యంగానైనా గమనించి ఈశాఖను మరిన్ని అధికారాలు ఇవ్వడం సంతోషదాయకమైన విషయం. కొంతమంది ఐ. ఏ. ఎస్. అధికారులు "ఎ.సి.బి"కు మరిన్ని అధికారాలు ఎందుకు? అని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఈ శాఖకు మరిన్ని అధికారాలు తగిన సిబ్బంది లేక పోవడం వల్లనే ఈ శాఖ పూర్తి స్థాయిలో తన కార్యకలాపాలను నెరవేర్చలేక పోవుచున్నది. నీతి నిజాయితీ గల ఉద్యోగస్తులు చాలమంది లంచగొండి అధికారుల క్రింద పడి నలిగిపోతున్నారు. ప్రభుత్వ రక్షణ మంచని ఆస్థులు గల పేదవారికి, హరిజనులు, గిరిజనులు, మహిళలు, మాజీ సైనికోద్యోగులు, వైకలంకు ఈ సహాయం అందిస్తారు.

న్యాయవాదిని నియమించి, అతని ఖర్చులు భరించి, కోర్టు ఖర్చులు నుండి మినహాయింపు కల్గిస్తామని గుంటూరు జిల్లా జడ్జి శ్రీ ఎం. మోహనరామిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గల ఈసహాయకకమిటీలను తాలూకాస్థాయికి కూడా విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు.

లోక్ అదాలత్

ఉచిత న్యాయ సహాయంలో భాగంగా వివాదాలను ఎక్కడికక్కడ సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలని "లోక్ అదాలత్" (న్యాయ సహాయ వేదిక) లను ప్రారంభించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో విశాఖపట్టణం, హైదరాబాద్, వరంగల్, శ్రీకాకుళం, అనంతపూర్, ఖమ్మం, ఒంగోలు, ఏలూరులలో మాత్రమే గల 'లోక్ అదాలత్'ను ఆగస్టు 24 న గుంటూరులో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. దాస్కరన్ ప్రారంభిస్తున్నారు. రాష్ట్ర న్యాయ సహాయక కమిటీ చైర్మన్ శ్రీ ఎ. రఘువర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

పూర్వకాలంలో గ్రామాలలోవివాదాలను గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించేవారు. అయితే గ్రామాలలో కక్షలు పెరిగి రెండుగా చీలి ఉండటంతో గ్రామ పెద్దల నమనాలో "లోక్ అదాలత్" లను మన దేశంలో ప్రారంభించారు.

పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, అనుభవం గల న్యాయవాదులు, సేవాభావం గల విద్యావేత్తలు సాంఘిక కార్యకర్తలు, మహిళా ప్రతినిధులలో ఒక కమిటీ నియమిస్తారు. ఈ కమిటీ సభ్యవర్తుం బృందం వలె వ్యవహరిస్తుంది.

ఎటువంటి వివాదంలయినాసరే సంప్రదింపులు. రాజీ ప్రయత్నాలద్వారా పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తారు. అయితే బలవంతంచేయడంగాక స్వచ్ఛందంగా హితబోధలు, సలహాలద్వారా సామరస్య పూర్వక పరిష్కారానికి కృషి చేస్తారు.

లోక్ అదాలత్‌లోకుదిరిన పరిష్కారం అంతిమం, కోర్టుతీర్పువలె మరోకోర్టులో దావా వేయడానికి వీలుండదు. అందుచేత వివాదాలు ఇతర కోర్టులకు ప్రాకి గ్రామ కక్షలు పెరగడానికి అవకాశం ఉండదు.

ఇప్పటికిప్పుడే మన దేశంలో ఆదరణ పొందుతున్న లోక్ అదాలత్ గుజరాత్ రాష్ట్రంలో విశేషంగా ప్రాచుర్యం పొందింది. దీనికి చట్టబద్ధస్థానం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

న్యాయసూత్రం పట్ల ప్రజలలో చైతన్యం, అవగాహన కల్గించడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు గుంటూరు జిల్లా జడ్జి శ్రీ మోహనరామిరెడ్డి తెలిపారు. తెలుగులో "చట్టాలు - హక్కులు" అనే పుస్తకం ముద్రించారు. గ్రామాల్లో వెనుకబడిన ప్రాంతాలలో తమ సహాయ శిబిరాలను నిర్వహించి ఈ పుస్తకాలను పంపిణీ చేయాలని భావిస్తున్నారు. జిల్లాలో నలుగైదుగురు న్యాయ సహాయ శిబిరాలను నిర్వహించడానికి రోటరీక్లబ్ ముందుకొచ్చింది.

న్యాయ సహాయ కార్యక్రమాలలో నాగార్జున విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగం, ఎ.సి. లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కూడా క్రియాశీలక పాత్ర వహించే కృషి చేస్తున్నది. న్యాయ సహాయ కార్యకర్తలకు శిక్షణా సౌకర్యం కల్పించి, వారిచే గ్రామాలలో ప్రజలకు న్యాయ సూత్రాలగురించి వివరింప చేసే ప్రయత్నాలు జరుగుతున్నవి.

రోడ్డుప్రమాదాలలో మరణిస్తేవారికు లకు వెంటనే రు. 15వేలు, గాయ పడితే రు. 7.5 వేలు పరిహారం చెల్లింపచేసే అవకాశం ఉందని జిల్లా జడ్జి చెప్పారు. ఈ విషయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సహకారం కోరామని, ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలియగానే అన్నారు.

- చలసాని నరేంద్ర

బొంబాయి-హైదరాబాదు

అయ్యా, ప్రస్తుతం హైద్రాబాదు లేదా నికింద్రాదాదు నుండి నేరుగా బొంబాయి ప్రయాణించడానికి హైద్రాదాదు నుండి నేరుగా హైద్రాదాదు-బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైలు మాత్రమే అందుబాటులో వుంది. ఇక మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణము సామాన్యులకు ముఖ్యంగా రెండవ తరగతి ప్రయాణికులకు అందుబాటులో లేదు. తర్వాత హైద్రాదాదు-పూనే ప్యాసెంజరు రైలు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు వెళ్తుందో ఎవరికీ తెలియదు.

సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మా ప్రయాణీకుల ఇబ్బందులను అర్థం చేసుకొని, మొన్నటి వేసవి సెలవులలో ప్రవేశపెట్టిన హైద్రాదాదు-అహమ్మదాదు ఎక్స్‌ప్రెస్ రైలును ఇప్పటికుంచి ప్రతిరోజూ హైద్రాదాదు-అహమ్మదాదుల మధ్య నడపగలరని మనవి చేస్తున్నాను.

అదే విధంగా హైద్రాదాదు నుండి బొంబాయి వరకు రోజూ ప్రత్యేకంగా హైద్రాదాదు-బొంబాయి మెయిల్ రైలు బండిని ప్రవేశపెట్టి ప్రతి ముఖ్యమైన స్టేషన్లలో ఆపి, హైద్రాదాదు బొంబాయిల మధ్య ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేయాల్సిందిగా మరీ మరీ కోరుతున్నాము.

క్రిష్ణమూర్తి. గోగి, దత్తనగర్ లోకాదాదు.

వైద్య హత్య

అయ్యా, మితిమీరిన రీజర్వేషన్ శక్తుల ఉగ్రవాదానికి పరాకాష్ఠా లేక లోపించిన భద్రతా ఏర్పాట్ల పరిణామం ధారవ మాజీ సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ ఎ.యస్. వైద్య దారుణ హత్య!

ఆయన జీవితం మనసైనిక దళాలకు స్ఫూర్తి. ముఖ్యంగా 1960, 71 భారత పాక్ యుద్ధాలలో ఆయన ప్రదర్శించిన వైర్య సాహసాలు ఎంతో ప్రశంసనీయమైనవి. ఆయన మరణంలో మనం ఓ మహా యోధుని కోల్పోయాం. ఏమైనా జనరల్ వైద్యకు బెదిరింపు లేఖ వచ్చిన తర్వాత కూడా తగిన రక్షణ లభించకపోవడం విధంగా హత్య చేయబడటం ఇచ్చి రంగా భద్రతా ఏర్పాట్ల లోపమే.

దేవిడ్ వి. ఎ. నగర్, ఏలూరు.

ప్రార్థన!

అమ్మా గోదారి
ఏదమ్మా మాకు దారి
చెయ్యకు మా జీవితాలు ఎడారి
ముక్కారుపంటలు అందించే
కల్పవల్లివి
మా ఆకలిమంటలు తీర్చే
అనురాగాలతల్లివి
ఉదక ఉపప్రుతంచే
ఉనికి సంశూన్యులమై
దీనానూన దీపితభయులమై
తల్లి ఒడిలో తల్లడిల్లే పిల్లలమై,
జననీ!
జన్మభూమిని విడిచి
ఎటికిపోము ఈ రాత్రి
కనిపించుటలేదు ధాత్రి
భూవలయం
అంతా జలమయం
అగ్రహించి
మా జీవితాలు వరదపాలు
చేసావ్
మా కాపురాలు బురదపాలు
చేసావ్
మా రోదన విని
మా వేదన కని
అనుగ్రహించు
ప్రసన్న జీవితాలు-
ప్రసాదించు.

-గొట్టాపుసింహాచలంబాబు

ఉగ్రకాండ

-యమునుల పద్యకావ్యము

శిపసర్గ

తతో యుద్ధం సమభవదా దారుణం రోమహర్షణం
సలిపేంద్రస్య పుత్రాణాం రావణస్యచ దీనతః 30

ఇక- చెప్పేదేముంది. యుద్ధానికి స్థిరబుద్ధియైన రావణునకూ వడుణుని కొడుకులకూ దారుణమూ గగుర్పాటు పుట్టించేదీ యుద్ధం జరిగింది.

అమాత్యైశ్చ మహావీర్యైః దశగ్రీవస్య రక్షసః
వారుణం తద్బలం సర్వం క్షణేన వినిపాతితమ్ 31

ఆ యుద్ధమునందు రావణుని మంత్రుల ప్రచండ పరాక్రమానికి లక్ష్యమై వరుణకుమార సైన్యమంతా క్షణకాలములో నడిపోయింది.

నిమీక్ష్య స్వబలం సంఖ్యే వరుణస్య సుతాస్తదా
అస్త్రితా శ్చండకోపేన నివృత్తా రణకర్మణః 32

వరుణసైన్యం తమ అధినములో ఉన్నది అలా పరదంమాని వరుణ నందనులు రాక్షసనీరక్రూరవర సమూహముచే పీడితులై యుద్ధంనుంచి మరలి పోయారు.

(ఆ సమయములో రావణుని మంత్రులు ఆకాశమునందుండి యుద్ధం చెయ్యడం- వరుణకుమారులు క్రిందనుండి ఎదిరించడం జరిగింది. ఆ కారణంవల్ల తమసేన దెబ్బతిన్నది- అది గ్రహించి వారు వెనుకంజవేశారు.

(సశేషం)

దినఫలం

24-8-86 అదివారం శక. సం. 1908 - భాద్రపదం - 2

మేషం: అయిన వారిలో స్నేహం అధిక మవుతుంది. నూతన వ్యక్తులలో పరిచయం ఏర్పడుతుంది. అవసరాలకు ద్రవ్యం అందుతుంది. వ్యాపారమందు అనుకూలత ఏర్పడుతుంది.

వృషభం: ప్రత్యర్థులలో తగాదాలు ఏర్పడవచ్చు. వృత్తి

భాషలు, సంస్కృతిరక్షణ: మేధావులకు కేంద్రమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 23

ప్రజలు మాట్లాడే భాషలనూ, సంస్కృతినీ పరిరక్షించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే కాదనీ, మేధావులూ, సాహితీవేత్తలు సైతం వాటి అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర విద్యా, సాంస్కృతిక శాఖల సహాయమంత్రి శ్రీమతి క్రిష్ణసాహి విలుపు నిచ్చారు.

ఎనిమిదవ అఖిల భారత ఉర్దూ మహాసదసును ప్రారంభించిన అనంతరం శ్రీమతి క్రిష్ణా సాహి ప్రసంగిస్తూ భారత దేశ సంస్కృతి విభిన్న భాషల సమ్మేళనమనీ వాటిని పరిరక్షించుకోవడం, అభివృద్ధి చేయడం అందరి కర్తవ్యమని పేర్కొన్నారు.

శ్రీమతి సాహి ఉర్దూభాష ప్రాశస్త్యాన్ని ప్రస్తావిస్తూ స్వాతంత్ర్య సమరంలో ఉర్దూభాష ప్రధాన పాత్రవహించిందని అన్నారు. లక్నోలో పుట్టిన ఈ భాష రాను రానూ అభివృద్ధి చెంది భారతీయుల హృదయాలను హత్తుకుపోయిందని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా ఆమె తన తండ్రి జీవితంలోని అంశాలను ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యయోధుడైన నా తండ్రి జైల్లో ఉండగా ఉర్దూభాష నేర్చుకొనడానికి తహతహలాడారనీ. జైల్లో మరో సహచరునికి అయన హిందీని నేర్పుతూ తాను ఉర్దు అధ్యయనించారని శ్రీమతి సాహి అన్నారు. ఉర్దూభాషలో ఉన్న మాధుర్యం అతిగొప్పదనీ, ఆ సాహిత్యం ప్రశస్తమైందని తన తండ్రిచెప్పేవారని ఆమె అన్నారు.

నూతన జాతీయ విద్యావిధానంలో ఉర్దు భాషను తగినంత ప్రాముఖ్యం ఇవ్వడం జరిగిందనీ దానిని మరింత అభివృద్ధికి కృషిచేస్తామని ఆమె అన్నారు. స్వాతంత్రోద్యమ సంగ్రామంలో హిందూ-ముస్లిం-సిక్కు-క్రైస్తవ సోదరులు భుజం భుజం కలిపి పాల్గొన్నారనీ అన్ని భాషలు, జాతులు ఐకమత్యతతో ఆనాడే ప్రారంభమైందని ఆమె అన్నారు.

మహాసభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యామంత్రి ప్రసంగిస్తూ ఉర్దు భాషకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహిస్తున్నదని అయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ఉర్దు స్కూళ్ళలో ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ చేయవల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశామనీ ఇప్పటికే 450 మంది నియామకం జరిగిందనీ అయన అన్నారు. త్వరలో ఒక ఉర్దు రెసిడెన్షియల్ పాఠశాలను స్థాపించబడుతున్నట్లు కూడా అయన ఈ సందర్భంగా చెప్పారు.

రాష్ట్రంలోని 23 ఉర్దు పాఠశాలలను హైస్కూలు స్థాయికి ఈ సంవత్సరంలో పెంచామని అయన చెప్పారు. ఉర్దు పాఠ్య పుస్తకాల కొరత ఉన్నదని గతంలో విన్నానని. అదే మాట మళ్ళీ వింటున్నాను పుస్తకాల కొరత ఉన్నట్లు తనకు మళ్ళీ వినిపించకుండా తగినన్ని సరఫరా చేయాలని ఆమె విద్యామంత్రిని కోరారు. ఉర్దూ అకాడమీని కూడా మరింత పటిష్టం చేయాలని ఆమెకోరారు. భారతదేశంలోనే మొదటి ఉర్దూ విశ్వవిద్యాలయం ఉస్మానియా విశ్వవిద్యాలయమని అలాంటి చోట ఉర్దూ అభివృద్ధి మరింతగా జరుగాలని ఆమె అన్నారు.

వరద బాధితులకు సాయపడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విరాళాలు విరివిగా యివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు

అఖిల భారత ఉర్దు ఎడ్యుకేషనల్ కమిటి ఆధ్వర్యంలో మహాసభ ఏర్పాటయింది. అధ్యక్షులు శ్రీ జలీల్ పాషా స్వాగతం పలికారు. ఉన్నత విద్యా డైరెక్టర్ శ్రీ వెంకటరెడ్డి, ఎడ్యుకేషనల్ డైరెక్టర్ శ్రీ వెంకారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు టి. సివసీంరావు కూడా ప్రసంగించారు.

వరదనిధికై విద్యార్థి రక్త దానం

పుష్కలంగా ధనం ఉండి కూడా అపదలో ఉన్న వారికి మాట లు తన్న ఎటువంటి సహాయం చేయని వారు అధికంగా ఉన్న ఈ రోజుల్లో

ఒక విద్యార్థి తన రక్తాన్ని అమ్మి వరదబాధితులకు విరాళం ఇవ్వడం అపూర్వమైన విషయమే.

వరదబాధితుల కన్నీటిగాథలకు తలించి పోయిన ఎలమంచిలి మధు అనేవిద్యార్థి తనవద్ద డబ్బులేకపోతే తన రక్తాన్ని అమ్మగా వచ్చిన వందరూపాయలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు పంపించాడు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు విలేకరులకు నేడుతన విషయం తెలిపారు.

మదుతంత్రి శ్రీ ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో బిల్ కలెక్టరుగా పని చేస్తున్నాడు. బెంగుళూరులో బి.ఫార్మసీ కోర్సు చదువుతున్న డబ్బు లేనందువల్ల రక్తాన్ని అమ్మి వంద రూపాయలు పంపుచున్నానని ఈ డబ్బు ఏ ఒకరిద్దరు బాధితులకైనా రెండు పూటలు తిండి పెడితే సంతోషిస్తానని మధు ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నాడు వరదబాధితుల సహాయార్థం అని రక్తంతో రాసిన ఒకపత్రాన్ని కూడా మధు పంపించాడని శ్రీ రామారావు చెప్పారు.

వేర్పాటు శక్తుల బుజ్జగింపు : ప్రణబ్

బెంగుళూరు, ఆగస్టు 23:

వేర్పాటువాద శక్తులను బుజ్జగించే ధోరణి అవలంబించడం ద్వారా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి వారిని ప్రోత్సహిస్తున్నారని మాజీ కేంద్ర అర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ అరోపించాడు.

కాంగ్రెస్ (ఐ) నుంచి బహిష్కరింపబడిన కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావు, కొత్తగా స్థాపించిన భారతీయ జాతీయ కాంగ్రెస్ (ఇందిరా గాంధి) రాష్ట్రస్థాయి సదస్సులో శ్రీముఖర్జీ కుప్రవాదంనాడు ఇక్కడ ప్రసంగించాడు.

పంజాబ్, అస్సాం, మిజోరమ్ ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మతతత్వ, వేర్పాటువాద శక్తులను ప్రోత్సహించారని ముఖర్జీ అన్నాడు. అసలు ఈ దేశం పొడుదేకాని శ్రీ లాల్ డెంగాను మిజోరమ్ ముఖ్యమంత్రిని చేయడంద్వారా శ్రీరాజీవ్‌గాంధి అపూర్వమైన శక్యకు పాల్పడ్డారని అయన విమర్శించాడు. తనకు నచ్చిన వ్యక్తిని నాయకునిగా ఎన్నుకునే ప్రాథమిక హక్కు మిజో ప్రజలకు లేకుండాచేశారని అయన అన్నాడు.

పంజాబ్ ఒప్పందం అనంతరం ఒక మతానికి చెందిన వేలాది కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళాయని. అస్సాంలో అల్పసంఖ్యాక వర్గాలను రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారని శ్రీ ముఖర్జీ అన్నాడు.

శ్రీ రాజీవ్ గాంధి కుదుర్చుకున్న ఒప్పందం వల్ల ఈ మూడు రాష్ట్రాలూ కాంగ్రెస్ (ఐ) బలహీన పడిందని. ఇందువల్ల ప్రాంతీయశక్తులకు ప్రోత్సాహం లభించిందని ఇది ప్రమాదసూచన అని ముఖర్జీ అన్నాడు.

ఆర్థికరంగంలో దేశం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని. 15 కోట్ల డాలర్ల కోసం అనీయాఅభివృద్ధిబ్యాంకును కేంద్ర ప్రభుత్వం ఆశ్రయించడం నిస్సిగ్గు చేటని అయన విమర్శించాడు.

అక్టోబర్‌లో జనతా దేశవ్యాప్త ఉద్యమం

న్యూఢిల్లీ ఆగస్టు 23:

ప్రాంతీయ అసమానతలు, వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ధరల వ్యత్యాసం తొంగించు, పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ రాజ్యాంగ సవరణ అనే తమ డిమాండ్ల సాధనకు అక్టోబర్ 5వ తేదీనుండి జనతాపార్టీ దేశవ్యాప్త అందోళన ప్రారంభించనున్నది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండజ్ విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ యీ విషయాన్ని తెలిపాడు. ఈ ఉద్యమం ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌ఘర్ ప్రాంతంలో కలిసి 12 జిల్లాలు, పశ్చిమ ఒరిస్సాలోని అడుజిల్లాలు, పశ్చిమ బెంగాల్‌లోని మూడు జిల్లాలలో ప్రారంభిస్తామని అయన అన్నాడు.

తలసరి అదాయం, అభివృద్ధి అంశాలలో యీ ప్రాంతాలు దాగా వెనుకబడి వున్నాయని. దేశజనాభాలో నాలుగవంతు యిక్కడే వుందని అయన చెప్పాడు.

దేశజనిజ సంపదలో 90 శాతం యీ ప్రాంతాలనుంచే లభిస్తున్నా ఈ ప్రాంత అభివృద్ధికి జాతీయ పెట్టుబడిలో 10 శాతం కేటాయించడం పట్ల విచారకర మని శ్రీ ఫెర్నాండజ్ అన్నాడు.

తన అధ్యక్షతలోని పార్టీ జాతీయ ప్రచారవర్గం సమావేశంలోయీ ఉద్యమ నిర్ణయం తీసుకున్నట్లు అయన తెలిపాడు. ఆ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ కూడా హాజరయ్యారు. ఈ ఉద్యమంలో అక్షమందికి పైగా సమావేశ ప్రదర్శనలు పాల్గొంటారు.

ఇటీవల అరుణాచల ప్రదేశ్‌లో చైనా చొరవాటుపట్ల అయన విచారం వ్యక్తం చేశాడు. ప్రధాని ప్రకటన పెకింగ్‌తో రేపిపై చైనాపై భారతికి భిన్నంగా వుందని అయన అన్నాడు.



ఆంధ్రా మార్కెట్ నుంచి మెరిట్‌ను రక్షించండి అంటూ 5 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్‌లో సైకిల్‌ర్యాలీ జరిపినప్పటి చిత్రం.

ఆర్.టి.సి.కి రు 1.25 కోట్లు నష్టం కోటయ్య

రిజర్వేషన్ల వ్యతిరేక అందోళన వల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు రు. 1.25 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఆర్.టి.సి. అధ్యక్షుడు శ్రీ ఆరేటి కోటయ్య శనివారం ఉదయం ఇక్కడ విలేఖరులకు చెప్పారు. 1500 బస్సులు పాక్షికంగా దెబ్బతిన్నాయని అయన అన్నాడు.

ఆర్.టి.సి. ప్రజల ఆస్తి అని దానిని సామాన్య ప్రజల రవాణా సౌకర్యంగా పరిగణించి అస్తినష్టం కలగకుండా సహకరించాలని శ్రీ కోటయ్య కోరాడు.

రాష్ట్రంలో వరదబాధితులకు సహాయం చేయడానికి ఆర్.టి.సి. లో కొన్ని పంపులు ముందుకు వచ్చాయని, మిగిలిన పంపులుకూడా ముందుకు వచ్చి, కలిసికట్టుగా బాధితులకు సహాయపడాలని అయన విజ్ఞప్తి చేశాడు.

[illegible] తో కలిసి తాము వరంగల్, ఖమ్మం జిల్లాలలో పర్యటించి వరద బాధితులను పరామర్శించి వచ్చామని శ్రీ కోటయ్య చెప్పాడు. బోర్డు సభ్యులతో కలిసి ఈ వెళ్ళాడు వారంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పర్యటించి. వరద సందర్భంగా ఆర్.టి.సికి సంభవించిననష్టాన్ని మదింపు చేయనున్నట్లు శ్రీ కోటయ్య తెల్పాడు.

అనంతపురంలో సంఘర్షణ సమితి సైకిల్ యాత్ర

అనంతపురం, ఆగస్టు 23:

రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ నవసంఘర్షణ సమితి కార్య కర్తలు పట్టణంలోని ప్రధాన మార్గాల ద్వారా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్.టి.ఆర్.డౌన్‌డౌన్ అనే నినాదాలతో సాగిన ఈ రాలీ ప్రశాంతంగా జరిగింది. ఊరేగింపు వెళ్ళే మార్గాన శాంతి పరిరక్షణకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

నంద్యాల ఈద్‌గాకు మంత్రి ఫరూక్ భూదానం

హైదరాబాదు, ఆగస్టు 23

నంద్యాలలో ఈద్ గా ఏమిత్తం చక్కెర, వక్ఫ్ శాఖల మంత్రి ఫరూక్ అయన కుటుంబ సభ్యులు పట్టణంలోని రెండున్నర ఎకరాల స్వంత స్థలాన్ని విరాళంగా యిచ్చారు.

నంద్యాలలో ఈద్ గా లేనందున తామంతా గోరీం పరిసరాల్లో ప్రార్థన చేసుకోవలసి వస్తున్నదని స్థానిక ముస్లింలు మంత్రికి తమ ఇబ్బందిని చెప్పగోగా శ్రీ ఫరూక్, అయనకుటుంబ సభ్యులు ఈ తక్షణ నిర్ణయం తీసుకున్నారు.

విరాళం యివ్వబడిన భూమి నిలువ ప్రస్తుతం దాదాపు 6 లక్షలు.

మంత్రి అయన కుటుంబసభ్యుల దాతృత్వాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అల్‌హాజ్ సయ్యద్ అలి ప్రశంసిస్తూ రాష్ట్రంలోని ముస్లింలో అందరూ శ్రీ ఫరూక్ కుటుంబసభ్యుల విరాళాన్ని అదర్శంగా తీసుకోవాలని కోరాడు.

విరాళంగా యివ్వబడిన భూమిలో జరిగిన ఈద్-ఉల్-జోహా ప్రార్థనలలో నంద్యాల ముస్లిలలో పాటు శ్రీ ఫరూక్ కూడా పాల్గొన్నాడు.

కర్నాటక, మహారాష్ట్ర చర్య జంటనగరాల మంచినీటికి ఆటంకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23:

కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు మంజీరా నదిపై చిన్న నీటి పారుదల ప్రాజెక్టులని మిషతో, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులను విచ్చలవిడిగా నిర్మించడంవల్ల, జంటనగరాలకు నీటి సరఫరా కోసం నిర్మిస్తున్న సింగూరు ప్రాజెక్టు నీరు రాని పరిస్థితి ఎర్పడుతున్నదని, శాసనసభలో కాంగ్రెస్ (ఐ) ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి నేడిక్కడ విమర్శించాడు.

శ్రీ బాగారెడ్డి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాల ధోరణివల్ల సింగూరు ప్రాజెక్టు చారిత్రాత్మక కట్టడంగా నిలిచిపోయే ప్రమాదం వుందని అన్నాడు.

జంటనగరాలకు నీటిఎద్దడి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సింగూరుప్రాజెక్టుపై కోట్లాదిరూపాయలు ఖర్చుపెడుతున్నదని సింగూరుకు నీరు వస్తుందోరాదో మదింపు [illegible] ప్రాజెక్టులను నిర్మిస్తున్న పనులు తాను స్వయంగా చూడానని శ్రీ బాగారెడ్డి తెల్పాడు.

సింగూరుప్రాజెక్టు కింద 44వేల ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరాచేసే పథకాన్ని పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం రూపొందించి పెండ్లి విలిచే స్థితికిరాగా రాజీ. ప్రభుత్వం వచ్చి వాటిని రద్దు చేసిందని శ్రీ బాగారెడ్డి చెప్పాడు. ఇప్పుడు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకంవల్ల సింగూరుకింద ఒకఎకరానికు కూడా సేద్యపు నీరు లభించదని అయన అన్నాడు.

కర్నాటక, మహారాష్ట్ర, ప్రభుత్వాలు మధ్యతరహా ప్రాజెక్టులు కట్టకుండా పోతే నిజాంసాగర్, ఘనాపూర్ ఆనకట్టల గతి దేవుడికే తెలియాలని శ్రీ బాగారెడ్డి అన్నాడు.

సింగూరు ప్రాజెక్టు కింద మునిగిపోయ 68 గ్రామాలు గురించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని. నిర్వాసితులకు పునరావాస ఆలవెన్సు యివ్వడం లేదని శ్రీ బాగారెడ్డి తెల్పాడు.

నిర్వాసితులకు పునరావాస సౌకర్యం కల్పించాలని, ఇతర ప్రాజెక్టుల కింద ముంపునకు గురిపైన గ్రామాలకు వర్తింపచేసిన సౌకర్యాలను సింగూరు ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన వారికి కూడా వర్తింపచేయాలని కోరుతూ శ్రీ బాగారెడ్డి ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశాడు.

అవినీతికి పాల్పడ్డ ఒకే న్యాయం

హైదరాబాద్, ఆగస్టు 23:

అవినీతి పరుడైన వ్యాపారికి ఒక న్యాయం, అవినీతి పరుడైన ప్రభుత్వోద్యోగికి ఒక న్యాయం ఉండరాదని మూడవ అసనపు మెట్రోపాలిటన్ జడ్జీ శ్రీ ఎ.వి. కోటేశ్వరరావు నేడొక కేసులో తీర్పునిస్తూ చెప్పాడు.

అనధికారికంగా నిత్యావసరవస్తువులను చాకగా అమ్ముతున్న ఒక డీలర్‌కు సంబంధించిన కేసులో డీలర్‌తో బాటు ఆయనతో కుమ్మకైన అధికారులనుకూడా శిక్షించాలని అయన తన తీర్పులో చెప్పాడు.

కల్వకుర్తి తాలుకాలోని శ్రీ కె. క్రిష్ణారెడ్డి అనే అనధికార డీలర్ దుకాణంపై నిత్యావసర వస్తువుల సరఫరా విభాగం ఇన్స్‌పెక్టర్ శ్రీ టి. అంజయ్య దాడి చేసి అతనిపై కేసు పెట్టాడు.

అంతేకాక అయనకు సహకరించిన సివిల్‌సప్లైయి అధికార్లపై కూడా కేసులు పెట్టడానికి ప్రయత్నించాడు. అయితే డివ్యూటేషన్‌పై సరఫరాశాఖలో ఉన్న అధికారులపై నేరుగా ఎలాంటి చర్య తీసుకోరాదని ఎగ్జిక్యూటివ్ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చాడు.

అయితే ఈ ఉత్తర్వులను నిలిపివేస్తూ సంబంధిత అధికార్లపైకూడా కేసులు పెట్టవచ్చునని జడ్జి శ్రీ కోటేశ్వరరావు అదేశించారు. 1980 డిసెంబర్ 31 నుండి అనధికారికంగా వొకడిపో నడపిన డీలర్ క్రిష్ణారెడ్డికి రెండేళ్ల పాటు కారాగార శిక్ష మరో 500 రూపాయల జరిమానాను విధించారు.

అనధికారికంగా అధికార్లు కుమ్మకైనుమాడ ఆరేళ్ళ పాటు ఆ డీలర్‌కు నిత్యావసర వస్తువులు కేటాయించడం పట్ల జడ్జి ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.

జాతీయ భద్రతాదళం బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 23:

జాతీయ భద్రతాదళం బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించింది. లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది.

బిల్లుపై చర్చకుసమాధానమిస్తూ రాష్ట్రం విజ్ఞప్తిపై మాత్రమే ఈదళాన్ని రాష్ట్రంలో వినియోగించడం జరుగుతుందని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీగులాంనబీ ఆజాద్ చెప్పారు. సైనిక నిబంధనలు ఈ దళానికి వర్తిస్తాయన్నారు.

నేపాల్ సరిహద్దులో భారతీయుల అరెస్టు

ఖాట్మండు, ఆగస్టు 23

నేపాల్ సరిహద్దుల నుండి భారత్‌లోనికి అయుధాల అక్రమరవాణా చేయటానికి యత్నించిన యిద్దరు భారతీయులను సరిహద్దులలో అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. వారి వద్ద నుండి ఒక పిస్టల్ కత్తి, అనేక రౌండ్ల మందుగుండు స్వాధీనం చేసుకున్నారు.

విరాళాలు: జూనియర్ లెక్చరర్ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 23

ఉభయ గోదావరి, ఖమ్మం, వరంగల్ అదిలాబాదు జిల్లాలు వరదలవల్ల తీవ్రంగా నష్టపోయాయని, ఈ జిల్లాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణకుగాను ముఖ్యమంత్రి సహాయనిధికి ఉదారంగా విరాళాలను ఇవ్వవలసిందనీ రాష్ట్రంలోని జూనియర్ లెక్చరర్లకు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లసంఘం ప్రధానకార్యదర్శి శ్రీయు. దిష్టయ్యనాయుడు విజ్ఞప్తి చేశారు. సహాయ కార్యక్రమాలలో శక్తికొలదీ పాల్గొనవలసినదిగా కూడా అయన సభ్యులకు విజ్ఞప్తి చేశాడు.

ఆంధ్రకేసరి 115 వ జన్మదినోత్సవ సందర్భంగా శాసన సభ ముందుగల ప్రకాశం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు, మేయర్ శ్రీ ప్రకాశరావు, కేంద్రమంత్రి శ్రీ రామానందయాదవ్

రిలయన్స్‌పై దర్యాప్తుకు సిద్ధమే:

బెంగుళూరు, ఆగస్టు 23:

మాజీకేంద్రఅర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ విలేఖరులతో మాట్లాడుతూ తాము పదవిలో వున్నపుడు రిలయన్స్ పెక్స్ ఫైల్స్ లేదా సేతియా, స్వరాజ్ పాల్‌ల పెట్టుబడుల గురించి ఎలాటి దర్యాప్తు అయినా సిద్ధమేనని స్పష్టం చేశాడు. ఎం. ఎల్ కమిటి గాని దర్యాప్తు జరగవచ్చని సూచించాడు. తమపై నింద మోపే ప్రయత్నం జరుగుతోందని చెప్పాడు. అయినా దర్యాప్తుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించాడు.

''నన్ను నేరస్తున్నాడు, నాయింటిపై వందసార్లు దాడి చేశారు, నన్ను కట్టడం వెనుకపెట్టారు'' అన్నాడు.

ఈ ఏడాది అఖరులోగా జాతీయ స్థాయిలో తాము క్రొత్త పార్టీ పెట్టగలమని వెల్లడించాడు. ఏయితర పార్టీ లోనూ తాము చేరే అవకాశం లేకపోయినా కాంగ్రెసని విమర్శించాడు. శ్రీమతి విధానాలకు రాజీవ్‌నాయకత్వం కాంగ్రెసు దూరమైపోతోంది. చాడు.

ప్రజలు రాజీవ్ కాంగ్రెస్ పట్ల వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

నిర్వాసితులకు పునరావాస సౌకర్యం

నిర్వాసితులకు పునరావాస సౌకర్యం కల్పించాలని, ఇతర ప్రాజెక్టుల కింద ముంపునకు గురిపైన గ్రామాలకు వర్తింపచేసిన సౌకర్యాలను సింగూరు ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన వారికి కూడా వర్తింపచేయాలని కోరుతూ శ్రీ బాగారెడ్డి ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశాడు.

మ్యూజియంలో భారతీయ శిల్పకళాగ్యాలరీ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23:

జాతీయ సమైక్యతలో మన సంస్కృతి, సాంప్రదాయం, ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యమైన పాత్రను నిర్వహించాయని, కేంద్ర విద్యాసాంస్కృతిక శాఖల సహాయ మంత్రి శ్రీమతి కృష్ణా సాహి అన్నారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో భారతీయ శిల్పకళా గ్యాలరీ ప్రారంభోత్సవ సభలో అమె ప్రసంగిస్తూ మానవాళి యొక్క సంస్కృతి, సంప్రదాయాలను జాతీయ దృక్పథాన్ని విడనాడకుండా అంతర్జాతీయ దృక్పథంలో చూడాలని అమె అన్నారు. మూడవ సాలార్‌జంగ్ వలె అంతర్జాతీయ సంప్రదాయాలను ప్రతిబింబించే కళాఖండాలను సేకరించారని అమె చెప్పారు. సాలార్ జంగ్ మ్యూజియంను ప్రాంతీయ కళలు, సాంప్రదాయ చిహ్నాలు ఉంచటం కోరికే పరిమితం చేయకుండా జాతీయ, అంతర్జాతీయ కళాఖండాలను మిరిన్ని సేకరించి ఉంచాలని అమెఅన్నారు. భారతప్రభుత్వం మనజాతీ సంస్కృతులను ఎప్పటికప్పుడు గుర్తుంచుకోనేలా చేసేందుకు ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రాలు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిందని ప్రాచీన కళాఖండాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అమె అన్నారు. సభలనంతరం శ్రీమతి కృష్ణసాహి భారతీయ శిల్ప కళ గ్యాలరీని జ్యోతి వెలిగించి ప్రారంభించాడు. ఈ గ్యాలరీలో ప్రాచీన, భారతీయ శిల్పకళను ప్రతిబింబించే 41 కళాఖండాలను ఏర్పాటుచేశారు. ఇందులో 13, 15 శతాబ్దాల నాటివి కూడాఉన్నాయి. ఇందులో సేలకొండపల్లిలో దొరికిన బుద్ధ విగ్రహాన్ని కూడా ఉంచారు. శేషాంధ్ర మండి ముఖలింగ విగ్రహం కూడా తెప్పించాడు.

ఇందులో భారతీయశిల్పకళ వైవిధ్యాం ఉట్టిపడేలా చెక్కిన అనేక దేవతా శిల్పాలను ఉంచాడు. ప్రారంభోత్సవ సభలోఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ టి. నవనీతరావు కూడా ప్రసంగించాడు. మ్యూజియం డైరెక్టర్ శ్రీయం. యన్ నిగమ్ స్వాగతోపన్యాసం చేశాడు. శ్రీ టి. ఎస్. వర్మ వందన సమర్పణ చేశారు.

వైశ్యా బాంకు విరాళం

బెంగుళూరులోని వైశ్యా బాంకు చైర్మన్ శ్రీ రమేష్ గెల్లి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును కలుసుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి రు. 2.5 లక్షల చెక్కును అందజేశారు.

వరద బాధితుల సహాయక కమిటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 23:

గోదావరి వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు సహాయాన్ని అందించటానికి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సహాయతమయింది. పునరావాస సహాయక కార్యక్రమాలందించటానికి వివిధ జిల్లాలలో సమన్వయ సంఘాలను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జలగంవెంగళరావుఏర్పాటు చేశారు.

జిల్లాల వారీగా ఏర్పరచిన సమన్వయ సంఘాలలో క్రింది వారు సభ్యులుగా వుంటారు.

అదిలాబాద్ జిల్లా: సర్వశ్రీ జి. నర్సింహారెడ్డి (డి. సి. సి. అధ్యక్షుడు). జి. వి. సుధాకర్‌రావు (ఎమ్మెల్యే). నర్సారెడ్డి, రామచంద్రారెడ్డి (ఎమ్మెల్యే). జి. వి. శ్రీనివాసరావు, గోపాలరావు, టి. నాగయ్య, శ్రీహరిరావు, దిక్షపతి.

కరీంనగర్ జిల్లా: సర్వశ్రీ జె. చొక్కారావు (పార్లమెంటు సభ్యుడు), శ్రీపాదరావు (ఎమ్మెల్యే) కృష్ణారెడ్డి (డి.సి.సి. అధ్యక్షుడు). పి. జి. రంగారావు వరంగల్ జిల్లా: సర్వశ్రీ పురుషోత్తమరావు, ఎం. నర్సింహారెడ్డి (ఎమ్మెల్యే). అల్. సురేందర్ రెడ్డి (ఎమ్మెల్యే). జె. జనార్దనరెడ్డి (ఎమ్మెల్యే), జగన్నాయక్, రాజేశ్వరరావు.

ఖమ్మం జిల్లా: సర్వశ్రీ వందా లింగయ్య (ఎమ్మెల్యే). కె.వి. రమణ, వనమ వెంకటేశ్వరరావు, జె. సీతారామయ్య.

తూ.గోదావరి జిల్లా: సర్వశ్రీ కుడిపూడి ప్రభాకరరావు, సత్యనారాయణరావు, ఉండవెల్లి సత్యనారాయణ మూర్తి, ఎ సి.వై.రెడ్డి, రుద్రరాజు వీరరాజు, నయనాల జ్ఞానేశ్వరరావు, పంతం పద్మనాభం.

ప. గోదావరి జిల్లా: సర్వశ్రీ వై. రామకృష్ణరాజు, ఎం. రవీంద్రనాథ్‌చౌదరి వి.ఎ.ఆర్. పార్థసారథి, సుధాష్ చంద్రబోస్, చిట్టూరి మద్దారావు చౌదరి, కతారి ప్రభాకరరావు, పోలిశెట్టి వాసుదేవరావు, వర్ధనీడు సత్యనారాయణ, భాస్కరరావు.

కృష్ణాజిల్లా: సర్వశ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, కె. ఎస్. రావు (పార్లమెంటు సభ్యుడు). పేర్ని కృష్ణమూర్తి కనుమూరి బాపిరాజు (ఎమ్మెల్యే) బి. నిరంజనరావు.

నీలంసంజీవరెడ్డికి రాజీవ్ తేనీటి విందు

న్యూఢిల్లీ, ఆగస్టు 23:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి తేనీటి విందు యిచ్చారు. శ్రీ సంజీవరెడ్డి వైద్య పరీక్షకోసం నగరానికి వచ్చారు.

సభలు-సమావేశాలు

సా. 6.00 గంటలకు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్మియాంబర్‌బజారులోని బహెతి భవన్‌లో గణేశ మండపనిర్వాహకుల సమావేశం. గణేశఉత్సవ ఏర్పాట్లపై చర్చ.

ఎనిమిదవ ఆసియా క్రీడలు

సియోల్, ఆగస్టు 23:

ఎనిమిదవ ఆసియా క్రీడలు సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 5 వరకు సియోల్‌లో జరుగుతాయి. ఈ క్రీడలకు 25 దేశాలు పాల్గొంటాయి. 2000 మంది క్రీడాకారులు పాల్గొంటారు. 25 క్రీడలు జరుగుతాయి. ఈ క్రీడలకు 1500 మంది అధికారులు హాజరవుతారు. 1990 బీజింగ్ ఆసియా క్రీడలకు సియోల్ ఆతిథ్యం ఇవ్వనుంది.

పిల్లల ఉప్మా తినేస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్, ఆగస్టు 23 :

కేర్‌సంస్థ ఆధ్వర్యంలోని మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలు జరుగుతున్నట్లు తెలిసింది.

నిర్మల్ సమితిలోని 84 పాఠశాలలోని 8400 మంది విద్యార్థులకు కేర్ సంస్థ ఈ సౌకర్యం కలిగించింది. అయితే ఈ పథకానికి మంజూరయ్యే సొమ్మును ఉపాధ్యాయులు స్వాహాచేసి తయారుచేసే ఉప్మాను పశువులపాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

కేర్‌సంస్థ ఆదేశాలమేరకు విద్యా సంవత్సరంలోని 220 పనిదినాలలో విద్యార్థికి 80 గ్రాముల రవ్వ 5 గ్రాముల నూనె, 5 పైసల యితర చిల్లర ఖర్చుతో ఉప్మా సరఫరా చేయాలి. దానిలోరవ్వ, నూనె సంస్థ నేరుగా సరఫరా చేస్తుంది. 100 మందికన్నా అధికంగా వున్న పాఠశాలలో 75తోను, తక్కువగా వున్న పాఠశాలలో రు 45తోను వంటమనిషిని నియమిస్తారు.

అయితే ఉపాధ్యాయులు పైఖర్చుకు యిచ్చే డబ్బును స్వాహా చేస్తున్నారని విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా వ్రాస్తున్నారని తెలిసింది. సోయాబీన్ నూనెను హోటళ్లవారికి అమ్ముతున్నారని కూడా తెలుస్తోంది.

నకిలీ బిల్లులు యిస్తున్న ఉపాధ్యాయులపైన, బిల్లులు చెల్లిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

బావిలోపడి బాలిక మృతి

తానూరు మండలంలోని బెంబర్ గ్రామంలో సుమన్‌బాయ్ అనే 13సంవత్సరాల బాలిక బావిలో పడి మరణించింది. బావిలో నుండి నీరు తోడుతుండగా ప్రమాదవశాత్తూ బావిలో పడి మరణించిందని పైంసా సి. ఐ. శ్రీ ఆనందరావు తెలిపారు.

నుద్దవాగు ప్రవాహంలో పశువుల కావరియైన రాము అనే 14 ఏళ్లబాలుడు కొట్టుకొని పోయాడని కూడా ఆయన తెలిపారు. వాగుదాటుతున్న సమయంలో అకస్మాత్తుగా ప్రవాహం పెరగటం వల్ల ఎద్దుకొమ్ములను పట్టుకొని దాటటానికి ప్రయత్నించినా పట్టు తప్పి ప్రవాహంలో కొట్టుకొని పోయాడు. (కం)

సంగారెడ్డి పరిషత్తు పేరెంట్స్ లీగ్ త్వరలో ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 23 :

రిజర్వేషన్ల పరిరక్షణ, వ్యతిరేక ఉద్యమాల ప్రతిఘటన, రాజకీయ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర సమ సంగ్రామ పరిషత్తు పేరెంట్స్ లీగ్‌ను ఏర్పాటు చేస్తుందని కన్వీనర్ శ్రీ ఆర్. కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశంలో శాశ్వతిక కార్యవర్గాన్ని ఎన్నుకుంటుందని వివరించారు.

సుంకేశుల ఆనకట్టను కూడా ఆధునికం చేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23

రవశేశ్వరం కృష్ణాద్యారేజీల మాదిరిగా సుంకేశుల ఆనకట్టను కూడా ఆధునీకీకరణ చేయాలని కాంగ్రెస్(బ)శాసనసభ్యుడు శ్రీ జి. ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు.

ఈ ప్రాజెక్టును కూడా ఆర్థర్‌కాటన్ కాలంలోనే నిర్మించారని ప్రస్తుతం శాశ్వతిక ఏర్పాట్లను చేపట్టడానికి ఏర్పాటు చేసిన కమిటీలో రాయలసీమ రిటైర్డు ఇంజనీర్లను నియమించాలని ఆయన విలేఖరులతో చెప్పారు.

రాయలసీమ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాడని ప్రజలు అనుమానపడుతున్న శ్రీ శివరామకృష్ణయ్యకే అనంతపురం, చిత్తూరులకు వెళ్లే హైలెవల్ కెనాల్ దర్యాప్తు బాధ్యతను అప్పగించడంవల్ల ఆయన తీవ్ర అభ్యంతరం ప్రకటించారు.

తెలుగుగంగ ప్రాజెక్టుపైన శ్రీ చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ స్పష్టమయిన నీటి కేటాయింపు లేకుండా ఏ ప్రాజెక్టును అనుమతించమని తరపత్రం ప్రచురించిన ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టును మిగులు జలాలపై ఎట్లా చేపడుతున్నదని ఆయన ప్రశ్నించారు.

రాజమండ్రికి బస్సులు

విజయవాడ, ఆగస్టు 23 :

ఏలూరు డిపోనుంచి జంగారెడ్డిగూడెతో పాటు గిరిజన గ్రామాలకు బస్సులు నడుపుతున్నారు. అలాగే జంగారెడ్డిగూడెంనుంచి కొయ్యలగూడెంమీదుగా రాజమండ్రికి వెడుతున్నాయి.

కొవ్వూరునుంచి పోలవరం, కాళ్ళ పూడి, రాజమండ్రి, నిడదవోలు శివారుల వరకు బస్సులు నడుస్తున్నాయి.

నరసాపురం, భీమవరం, తణుకుల నుంచి యింకా బస్సులు నడవటంలేదు.

"బి. సి. నాయకుల మధ్య భేదాభిప్రాయాలు సృష్టికి ప్రభుత్వ కృషి"

విశాఖపట్నం, ఆగస్టు 23

వెనుకబడిన తరగతుల నాయకుల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ బాలా లక్ష్మణ్ బాపూజీలను కాక వొక్కడినే ఆహ్వానించి తరగతుల నాయకుడు అధ్యక్షుడు అనిపించాడు. బి. సి. లందరినీ ఆహ్వానించాలని సమావేశానికి ఆహ్వానించాలని తాము ముందే ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించినా పట్టించుకోలేదన్నారు.

రోడ్డు రవాణాపథకాలు : అభ్యంతరాలపై మంత్రి పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ గజెట్ 1981 ఏప్రిల్ 19వ తేదీన, 1980 డిసెంబరు 31న ప్రచురించబడిన రోడ్డు రవాణా పథకాలపై అభ్యంతరాలను సచివాలయంలోని కమిటీ హాలులో సెప్టెంబరు 18,19 తేదీలలో రవాణామంత్రి పరిశీలిస్తారు.

అభ్యంతరాలు తెలుపదలచిన వారు స్వయంగా హాజరవచ్చు లేదా తమ ప్రతినిధులను పంపవచ్చు.

నవ సంఘర్షణ సమితి అలియాబాదు శాఖ

హైదరాబాదు, ఆగస్టు 23

రాష్ట్ర నవసంఘర్షణసమితి అలియాబాదు విభాగం కార్యవర్గం కన్వీనరుగా ఏన్. విజేందర్‌సహా కన్వీనర్ బి.రవీందర్‌రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎ.సురేందర్ రెడ్డి మహిళా ప్రతినిధి అమరావతి.

పేరెంట్స్‌కమిటీ కన్వీనర్ ఆచార్య శంకరానంద్ ద్వివేది సహ కన్వీనర్లు శ్రీమతి కృష్ణకుమారి మదర్సనరెడ్డి సలహాదారులుగా సంకేత రామారావు వెంకయ్య బొందలి, మోహనరావు కోతాధికారి డాక్టర్ అంజిరెడ్డి.

రు. 30 కోట్లు మంజూరు పై బంగారు లక్ష్మణ్ విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 23

వరద బాధితుల సహాయానికి ప్రధాన మంత్రి శ్రీరాజీవ్‌గాంధి కేవలం రు. 30 కోట్లు ప్రకటించడం సముద్రంలో నీటి చుక్క వంటిదని ముఖ్యమంత్రి కూడా సరయన అంచెనా వేసి యివ్వలేదని బి. జె. పి. అధ్యక్షులు శ్రీ బంగారు లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికపై తక్షణ యుద్ధిక సహాయం అందించాలని కేంద్రాన్ని కోరారు.

బి. జె. పి. శాఖలు ధన వస్తు రూపేణా వసూళ్ళు చేయాలని, సహాయ శిబిరాలను పంపాలని సూచించారు.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది.

మిస్టర్ యూనివర్స్ అవార్డు 1984 "హెర్క్యులెస్" గా నటించిన చిత్రం

"హెర్క్యులెస్"

షోర్ ఎ/సి హైదరాబాద్

1_45 3_30 6_30 9_30

అడ్వాన్సుబుకింగ్ :- విశాఖ చెంద కుండుటకై ఇంటనే టిక్కెట్లు బుక్ చేసుకోండి. ఉ. 11_30 నుండి మ. 1 గం & సా. 4_30 నుండి 5_30 మధ్య. ఇవ్వబడును.

— పద్మాలయా స్టూడియోస్ విడుదల

డాక్టర్‌ను ఆదేశించిన ఎన్‌ఆర్ 'డూప్'

నరసాపురం, ఆగస్టు 23 :

ఎన్నికల సభల్లో ఎన్నెన్నో వేషాలు వేసిన శ్రీ ఎన్‌టి.ఆర్ వేషాన్నే అనుకరించిన వొక డూప్ నవసంఘర్షణ సమితి కార్యకర్తలు. అంతేకాదు. మంత్రులను ముఖ్యమంత్రులాగే ఆదేశించాడు కూడాను.

అయితే అధికారులు యీ చమత్కారంలో పాలుపంచుకుంటున్నారు. ఇటీవల 'తలో ఆనందం' ర్యాలీలో శ్రీఖమ్రుద్దీన్ ముఖ్యమంత్రి వేషం వేసుకుని ఆయన ప్రసంగాన్ని అనుకరించి నవ్వించాడు. ఆ తరువాత కలెక్టరుకు వినతిపత్రం సమర్పించే సమయంలో 'కలెక్టరుగారూ : ఈ ఉద్యమ విషయాన్ని ఎప్పటికప్పుడుమాకుతెలియజేయండి' అని ఆదేశించాడు. దానికి ఆ కలెక్టరుగారు 'అలాగేనండి' అని తలవంచాడు.

'సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి?' అని ఆ ముఖ్యమంత్రి డూప్ అరా తీయగా "చాలా బాగా జరుగుతున్నాయండి' అని కలెక్టర్ సమాధానమిచ్చాడు.

అంతకుముందు తనకు వినతిపత్రం సమర్పించిన చిన్నారి బాలికలు లలిత, యమున 'పాల్ రిజర్వేషన్లు అమలు చేయకండి' అని కోరగా ఆయన చిరునవ్వుతో 'అలాగేనమ్మా' అని వారిని లాలించారట కూడాను. కనీసంత కలాపోసన లేకపోతే ఎలాగ మరి. (వి)

నేడే చూడండి! నేడే చూడండి!

విజయవంతమైన 8 వ వారం

నందమూరి జయకృష్ణ సమర్పణలు రామకృష్ణ సినీ స్టూడియోస్

అనామయ్య గారి అల్లుడు

రామకృష్ణ నిర్మాత

కథ, మాటలు, పాటలు, దర్శకత్వం: నందమూరి హరికృష్ణ

తారకరామ హైదరాబాద్ 2-30 6-15 9-30

మనోహర్ సికింద్రాబాద్ 2-15 6-30 9-30

రామయ్య చిత్రమందిర్ వరంగల్

కిన్నెరసాని ఖమ్మం

నటరాజ్ నిజామాబాద్

శ్రీవెంకటేశ్వరడీలక్స్ కరీంనగర్

స్వర్ణకళామందిర్ జనగామ

అడ్వాన్స్ బుకింగ్ :- తారకరామ థియేటర్లో ప్రతిఆటకు ఒకగంట ముందుగా ఇవ్వబడును. — రామకృష్ణ రిలీజ్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

29 వ తేదీ శుక్రవారం విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

గమనిక :- మహేశ్వరీ 70 ఎం ఎం నందు ప్రప్రథమముగా రెగ్యులర్ ఆటలలో ప్రదర్శింపబడుతున్న తెలుగు చిత్రం.

శుక్రవారం, శనివారం, ఆదివారం రోజు 4 ఆటలు



కెప్టెన్ నాగార్జున

వి.జి.రాజేంద్రప్రసాద్

మహేశ్వరి 70ఎంఎం ఎ/సి హైదరాబాద్

రాజా డీలక్స్ ఎ/సి ముషీరాబాదు

అమరావతి 70mm ఎ/సి నైరతాబాద్ సత్యం 70mm ఎ/సి అమీర్‌పేట

రామచంద్ర ఎ/సి మల్కాజ్‌గిరి వెంకటాద్రి 70mm ఎ/సి దిల్‌సుక్‌నగర్

సంగం ఎ/సి హైదరాబాద్ (ఉదయం ఆటలు)

అజంతా ఎ/సి సికింద్రాబాద్ (ఉదయం ఆటలు)

గీత ఎ/సి రామచంద్రాపురం

నవీన్ వరంగల్

కాకతీయ 70mm ఎ/సి వరంగల్ (ఉదయం ఆటలు)

అశోక్ ఎ/సి హనుమకొండ

నర్తకి ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్ :- రేపటి నుండి మహేశ్వరీ 70 ఎం ఎం నందు ఉ. 11 గం. నుండి 1 గం. & సా. 4 నుండి 5 గం.ల వరకు ఇవ్వబడును.

— జగపతి పిక్చర్స్

విజయవంతమైన 17 వ సంయుక్తవారం!

రోజూ 3 ఆటలు 2-30 6-15 9-15

హెచ్చరిక: ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవరైనా ఎక్కడైన వీడియోలో ప్రదర్శించిన ఎడల వారు సెక్షన్ 52 A 64 ప్రకారం క్రిమినల్‌గా శిక్షార్హులు.

వెంకటేశ్వర 70ఎంఎం ఎ/సి హైదరాబాద్

అంజలి సికింద్రాబాద్

కాకతీయ 35mm వరంగల్ అశోక్ నిజామాబాద్ నర్తకి ఖమ్మం

నటరాజ్ కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్: వెంకటేశ్వర 70ఎంఎం థియేటర్‌లో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. — శ్రీలక్ష్మీచిత్ర

విజయవంతమైన 17 వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు



దర్శకత్వం: కోడి రామకృష్ణ

నిర్మాత: డి. రామానాయుడు

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్

అంజలి సికింద్రాబాద్ రోజూ ఉదయం ఆటలు ఉ. 11_00 గం.లకు

2_30 6_00 9_00

షాలిమార్ ఎ/సి (కింగ్‌కోఠి) ఉ. 11_15 గం.లకు

కృష్ణచిత్రమందిర్ ఉప్పల్ 3_00 6_15 9_15

కాకతీయ 70mm (వరంగల్)

సుందర్ (ఖమ్మం)

నటరాజ్ (మిర్యాలగూడ)

నటరాజ్ నల్గొండ

బాలకృష్ణ కరీంనగర్

నటరాజ్ నిజామాబాద్

అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రోజూ ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.లవరకు & సా. 4నుండి 5 గం.ల వరకున్నూ కృష్ణచిత్రమందిర్ థియేటర్‌లో ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. మరియు సా. 4 గం.ల 5 గం.ల వరకు గలదు. నైజాం : సురేష్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్

విజయవంతమైన 17 వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2_30 6_00 9_00

సంధ్య 35mm ఎ/సి-హైదరాబాద్

వెంకటరమణ 70mm కాచిగూడ రోజు ఉ. 11_30 గం.కు

రాజేశ్వర్ ఎ/సి-సికింద్రాబాద్ రేపటి నుండి రోజు ఉ. 11_30 గం.కు

సీతారామ వరంగల్

రాజరాజేంద్ర నిజామాబాద్

శకుంతల కోదాడ

శ్రీనివాస జగిత్యాల

లక్ష్మీ నల్గొండ

నర్తకి ఖమ్మం (ఉదయం ఆటలు)

అడ్వాన్సు బుకింగ్ : సంధ్య 35 ఎంఎం నందు ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. — శ్రీ సాయికృష్ణ ఫిలిమ్స్

ప్రతి ఒక్కరి ప్రశంసలు పొందుతున్న చిత్రం

చట్టాన్ని రక్షించడానికి చట్టాన్ని ఉల్లంఘించవలసి వచ్చింది. నేరానికి, చట్టానికి మధ్య నడిచే సంఘర్షణ

"శత్రు"

డా॥ రాజేష్‌అన్నా, మదనా సిద్దీక్, అశోక్‌కుమార్, అనుపమ్‌కుమార్‌దాస్, మాస్టర్ బాబు, అరుణ్ గోవిల్, కంచిపురి, రాజ్‌కిరన్ & ప్రేమ్‌చోప్రా

నేడు 4 ఆటలు

పరమేశ్వరి 35 ఎంఎం 11_30 2_45 6_15 9_00

మంజు 11_00 2_30 5_45 & 9_00

రాజా డీలక్స్ 11_45, 3_15, 6_30 & 9_30

షమా మిలన్ 70ఎంఎం 12_00, 3_00, 6_00, 9_00

అడ్వాన్స్ బుకింగ్ : ఉ॥ 11 గం॥ నుండి మ॥ 1 గం॥ & సా॥ 4గం॥ నుండి సా॥ 6గం॥ వరకు గలదు. — ఎవర్ షైన్ విడుదల

29 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల

పంపులో జరిగే దురాచారాలను రూపుమాపడానికి ప్రతిపాదించిన ఒక శ్రీగాథ ప్రతి స్త్రీ చూడవలసిన చిత్రం.

"ఔరత్"

డా. జీనత్ అమన్, శశికపూర్, సదాశివ అమ్రాపుర్కర్

సప్న 35 ఎంఎం

శుక్ర, శని, ఆదివారాలలో రోజూ 4ఆటలు

నటరాజ్ 70mm

రోజూ ఉదయం ఆటలు

సెప్టెంబరు 1 సోమవారం విడుదల

ఆషా (సాలిబండ) షామ్ రోజూ ఉదయం ఆటలు

అడ్వాన్స్ బుకింగు రేపటి నుండి సప్పనందు ఉదయం 11 గం. నుండి మ. 1 గం. వరకు & సా. 4 నుండి 6 గం. వరకు — వందన ఫిలింస్ రిలీజ్

నేడేచూడండి నేడేచూడండి

ప్రముఖ నవలా రచయిత "మల్లాది వెంకట కృష్ణమూర్తి" నవలకు ప్రముఖ దర్శకుడు "జంధ్యాల" అద్భుత రూపకల్పన.

నేడు 4 ఆటలు

గమనిక:- రామకృష్ణ 70 ఎంఎంలో ఈ చిత్రం బ్లాక్‌అండ్‌వైట్‌లో చూపించబడును.

శాంతి ఎ/సి-నారాయణగూడ 11_00 2_00 6_00 9_00

చిత్రాణి సికింద్రాబాద్ 11_30 2_30 6_30 9_30

మీరాడీలక్స్ ఎ/సి-లకిడికాపూల్ 11_00 2_00 6_00 9_00

శీష్‌మహల్ ఎ/సి-అమీర్‌పేట 11_45

శ్రీరమణ ఎ/సి-అంబర్‌పేట 2_45

తిరుమల ఎ/సి-చాదర్‌ఘాట్ 6_45

శ్రీదేవి ఎ/సి-చింతలగూడ 9_45

రామ్ ఎ/సి-లాలాపేట 11_00

షా థియేటర్ హె.ఎం.టి. రోడ్ 2_00 6_00

గోకుల్ 70mm ఎ/సి-ఎర్రగడ్డ 9_00

మేనక ఎ/సి-(లాల్‌దర్వాజ) మొదటివారం రోజూ 4 ఆటలు 11_00 2_00 6_00 9_00

గీత ఎ/సి-రామచంద్రాపురం 12_15 3_30 7_15 10_15

రామకృష్ణ 70mm హైదరాబాద్ ఉ. 10_30 గం.కు

సుభాష్ ముషీరాబాదు రోజు ఉ. 10 30గంకు

రామయ్యచిత్రకళామందిర్ వరంగల్

రామాటాకీస్ వరంగల్

భారత్ కరీంనగర్

రాఘవమహల్ ఖమ్మం

విజయాటాకీస్ నిజామాబాదు

శ్రీదేవి హనుమకొండ

అశోక్‌టాకీస్ నిజామాబాదు (ఉదయం ఆటలు)

అన్నపూర్ణ ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్ : శాంతి ఎ/సి నందు ఉ. 11 గం. నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు గలదు. మిగతా థియేటర్లలో ప్రతి ఆటకుఒక గంటముందుగా ఇవ్వబడును. విశాఖ చెందకుండుటకై మీ సీట్లు ముందుగా బుక్‌చేసుకోండి. — నైజాం : విక్రమా ఫిలిమ్స్ విడుదల

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.